ఉష్ణోగ్రత శుక్రవారం గరిష్ఠం : 30.0 కనిష్ఠం : 20.0

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

5



శ్రీ సత్యసాయి

జిల్లా వార్తలు

శనివారం 15 నవంబరు 2025




కచేరి నిర్వహిస్తున్న రూప

సితార వాయిద్యం.. భక్త సమ్మోహనం..

సత్యసాయి శత జయంత్యుత్సవాల రెండోరోజు అలరించిన రూప బృందం

పుట్టపర్తికి పెరిగిన భక్తుల తాకిడి




చిత్రావతి నదిలో ఏర్పాటు చేసిన లేజర్ షో

నేటి కార్యక్రమాలు

సత్యసాయి బాబా శతజయంతి వేడుకల మూడోరోజు శనివారం ప్రశాంతి నిలయంలో పలు కార్యక్రమాలు నిర్వహించనున్నారు. సాయికుల్వంత్ హాల్‌లో విద్యార్థులు వేదపఠనం చేస్తారు. భక్తిగీతాలను ఆలపించనున్నారు. వేడుకల్లో పాల్గొనే భక్తులకు నారాయణసేవ చేస్తారు.

పుట్టపర్తి/టౌన్, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): సత్యసాయి బాబా శత జయంత్యుత్సవాలు అట్టహాసంగా కొనసాగుతున్నాయి. పుట్టపర్తికి భక్తుల తాకిడి విపరీతంగా పెరిగింది. చిత్రావతి నదిలో లేజర్ షో ఏర్పాటుచేశారు. ప్రభుత్వ కార్యాలయాలను విద్యుద్దీపాలతో అలంకరించారు. ఉత్సవాల రెండోరోజు శుక్రవారం ప్రశాంతి నిలయంలోని సాయికుల్వంత్ హాల్‌లో సత్యసాయి మహాసమాధిని ప్రత్యేకంగా అలంకరించి, పూజలు చేశారు. విద్యార్థుల వేదపఠనంతో వేడుకలు ప్రారంభమయ్యాయి. సత్యసాయి విద్యార్థులు మధుర గానంతో భక్తులను అలరింపజేశారు. సాయంత్రం ప్రముఖ సితార విద్వాంసురాలు రూప బృందం భక్తులను అలరింపజేసింది. వేలాదిమంది భక్తులు సత్యసాయి మహాసమాధిని దర్శించుకున్నారు. నారాయణ సేవ పేరిట 80వేల మందికి అన్నదానం చేశారు.



ప్రత్యేక ఏర్పాట్లు

- పుట్టపర్తికి వచ్చే భక్తుల కోసం రైల్వేస్టేషన్ నుంచి ప్రశాంతి నిలయం వరకు ఉచిత బస్సులు ఏర్పాటు చేశారు.
- సమీప ప్రాంతాల నుంచి దాదాపు 300 అదనపు బస్సు సర్వీసులు నడపనున్నారు. యాత్రికుల రద్దీని బట్టి వాటి సంఖ్యను పెంచనున్నారు.
- 165 ప్రత్యేక రైళ్లను నడపనున్నారు.
- ప్రశాంతి నిలయం పరిసర ప్రాంతాల్లో యాత్రికుల కోసం విస్తృతంగా మౌలిక సదుపాయాలు కల్పించారు.
- భోజన కౌంటర్లు, వైద్య శిబిరాలు, తాగునీటి ఏర్పాట్లు, రాత్రివేళ అవసరమైన లైటింగ్ సదుపాయాలు, వృద్ధులు, దివ్యాంగులకు మినీ బస్సుల ద్వారా ప్రత్యేక రవాణా సౌకర్యాలు
- మున్సిపాలిటీ ఆధ్వర్యంలో 300 మంది శానిటేషన్ కార్మికులు, సూపర్‌వైజర్లను

(మిగతా 6వ పేజీలో..)

లేజర్ షో అదుర్స్

చిత్రావతి నదిలో ఏర్పాటు చేసిన లేజర్ షో ఆకట్టుకుంటోంది. శత జయంత్యుత్సవాలను సూచించేలా షో నిర్వహిస్తున్నారు. ఇది పట్టణానికి ప్రత్యేకాకర్షణగా నిలిచింది. తిలకించేందుకు పెద్దఎత్తున భక్తులు తరలివస్తున్నారు.

సేవే పరమార్థం..

- 120 దేశాల్లో సత్యసాయి సేవాదళ్ కార్యక్రమాలు
- తిరుమల వలంటరీ వ్యవస్థకు స్ఫూర్తి

6



నేడు పురానికి ఎమ్మెల్యే బాలకృష్ణ రాక



హిందూపురం, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ నియోజకవర్గ పర్యటనలో భాగంగా శనివారం నియోజకవర్గానికి రానున్నారు. సాయంత్రం 3గంటలకు చిలమత్తూరు మండలం కొడికొండ వద్ద ఉన్న హిల్స్ గెస్ట్‌హౌస్‌లో నియోజకవర్గంలోని అధికారులు, నాయకులతో ఆయన సమీక్ష జరుపనున్నారు. ఆదివారం ఉదయం 9గంటలకు మలుగూరులో నూతనంగా నిర్మించిన పశువుల ఆసుపత్రిని ప్రారంభిస్తారు. పట్టణంలోని వాల్మీకి ఆలయంలో ప్రత్యేకపూజల్లో పాల్గొంటారు. ఆర్టీసీ బస్టాండు వద్ద ఉన్న ఆసుపత్రిని ప్రారంభిస్తారు. రూ. 92.5కోట్లతో హిందూపురం మునిసిపాలిటీలో సీసీరోడ్లు, డ్రైనేజీలు నిర్మాణం ప్రారంభించనున్న నేపథ్యంలో అందుకు సంబంధించిన పైలాన్‌ను బాలాజీ సర్కిల్‌లో ఆవిష్కరిస్తారు. కనకదాస జయంతి కార్యక్రమంలో పాల్గొంటారు. అక్కడి నుంచి ముద్దిరెడ్డిపల్లిలో చౌడేశ్వరీ కల్యాణమండపం, హ్యాండ్‌లూమ్స్, టెక్స్‌టైల్స్ ఆధ్వర్యంలో సబ్సిడీ కింద మంజూరైన చేనేత పరికరాలు అందజేస్తారు. సాయంత్రం 4గంటలకు సోమందేపల్లిలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తారు. సోమవారం ఎమ్మెల్యే కార్యాలయంలో 38 మందికి సీఎం సహాయనిధి చెక్కులు అందజేస్తారు. 10గంటలకు పట్టుపరిశ్రమశాఖ అధికారులతో సమీక్ష జరుపనున్నారు.

బిహార్‌లో మోదీ ప్రభంజనం

- బీజేపీ జిల్లా అధ్యక్షుడు జీఎం శేఖర్

గోరంట్ల, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): బిహార్ రాష్ట్రంలో ప్రధాని మోదీ ప్రభంజనం కొనసాగిందని, అందుకే ఎన్డీఏ కూటమి ఘన విజయం సాధించిందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు జీఎం శేఖర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. బిహార్ ఎన్నికల ఫలితాల పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. కుంభకోణాలు, దౌర్జన్యాలు, అక్రమాలు, అన్యాయాలు చేసి ఆస్తులు కూడబెట్టిన నాయకుల వారసత్వాన్ని ప్రజలు మట్టికరిపించారన్నారు. కులమత విద్వేషాలతో చిచ్చుపెట్టి అధికారం కైవసం చేసుకోవాలన్న రాహుల్, సోనియా గాంధీల ప్రయత్నంతో 95 శాతం స్థానాల్లో డిపాజిట్లు గల్లంతయ్యాయన్నారు. భవిష్యత్తులో తమిళనాడు, కర్ణాటకలో కూడా ఎన్డీఏ కూటమి అధికారంలోకి రావడం ఖాయమన్నారు.

ఉత్తుత్తి.. దాడులేనా..!



ఐరన్ పరిశ్రమలో తనిఖీలు చేస్తున్న విజిలెన్స్ అధికారులు

- ఏసీబీ, విజిలెన్స్ వరుస దాడులు
- రికార్డులను తీసుకెళ్లిన అధికారులు
- ఆ తర్వాత అంతా గప్‌చుప్..
- అక్రమాల నిగ్గు తేల్చేరా..?

హిందూపురం, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలో వరుసగా మూడు రోజులు ఏసీబీ, విజిలెన్స్ దాడులు జరిగాయి. ఈ దాడుల్లో ఏం దొరికిందనేది ఇంకా సంబంధిత శాఖాధికారులు వెల్లడించలేదు. చిలమత్తూరు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో ఈనెల 5, 6 తేదీల్లో ఏసీబీ అధికారులు దాడులు చేశారు. నగదు రూ.4,060 దొరకగా.. రికార్డులను ఏసీబీ అధికారులు తీసుకెళ్లారు. ఆ తరువాత ఏం జరిగిందో ఇంకా సంబంధిత అధికారులు వెల్లడించట్లేదు. 7న తూముకుంట పారిశ్రామికవాడలో పరిశ్రమలపై విజిలెన్స్‌తోపాటు మరో ఆరు శాఖల అధికారులు ఏకకాలంలో దాడులు చేశారు. ఈ క్రమంలో రెండు పరిశ్రమల్లో తరలిస్తున్న సరుకు తూకాల్లో వ్యత్యాసం ఉండటంతో రూ.5లక్షలు చొప్పున జరిమానా విధించారు. ఉత్పత్తి లెక్కల్లో తేడా చూపడం ద్వారా ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నట్లు సమాచారం. ఈ తరుణంలో రికార్డులను విజిలెన్స్ అధికారులు స్వాధీనం చేసుకుని, వాణిజ్య పన్నుల శాఖాధికారులకు అప్పగించారు. ఆ తరువాత వాటిలో అక్రమాలు జరిగాయా, లేదా.. అన్నది ఇప్పటికీ అధికారులు బయటకు చెప్పలేదు.

దాడుల తరువాత..

చిలమత్తూరు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంపై దాడులు చేసిన ఏసీబీ అధికారులు రికార్డులను తీసుకెళ్లారు. కొన్ని భూములకు సంబంధించి రిజిస్ట్రేషన్‌లో వ్యత్యాసాలు, అక్రమాలు ఉన్నట్లు సమాచారం. ఇతర ప్రాంత భూములను సైతం ఇక్కడ రిజిస్ట్రేషన్ చేయడంతోపాటు మరికొన్ని రికార్డుల్లో అక్రమాలు జరిగినట్లు ఏసీబీ అధికారులు ప్రాథమికంగా గుర్తించినట్లు సమాచారం. హిందూపురం మండలం తూమకుంట పారిశ్రామికవాడలోని పరిశ్రమల్లో అవకతవకలు భారీగా ఉన్నట్లు విజిలెన్స్ దాడుల్లో వెలుగు చూసినట్లు తెలిసింది. ఆ రికార్డులను వాణిజ్య పన్నుల శాఖాధికారులు తీసుకెళ్లారు. ఇప్పటి వరకు ఈ రెండు దాడుల్లో ఏం జరిగింది, అక్రమాలు వెలుగు చూశాయా అన్న దానిపై సంబంధిత శాఖాధికారులు నోరుమెదపలేదు. దాడుల తరువాత గప్‌చుప్‌గా ఉండిపోయారు. సంబంధిత శాఖాధికారులు తీసుకెళ్లిన రికార్డుల్లో ఏముందో తెలియాల్సి ఉంది.

అక్రమాలు వెలుగు చూసేనా..?

చిలమత్తూరు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం, తూముకుంట పారిశ్రామికవాడలో విజిలెన్స్ దాడులతో అక్రమాలు వెలుగుచూసేనా అని సంబంధిత శాఖాధికారులే ఎదురుచూస్తున్నారు. గతంలో కూడా విజిలెన్స్ దాడులు జరిగినపుడు అక్రమాలు జరిగి ఉండవచ్చని చెప్పడం, ఆ తరువాత అన్నీ బాగున్నాయని క్లీన్‌చిట్ ఇవ్వడం పరిపాటిగా మారింది. ఈసారి కూడా విజిలెన్స్ అధికారులు అలాగే చేస్తారా, అక్రమాలు బయటపెడతారా.. అన్నది తేలాల్సి ఉంది. పరిశ్రమల యజమానులు కొన్నిశాఖలను మ్యానేజ్ చేయడంలో దిట్టలు. ఈ పరిస్థితుల్లో విజిలెన్స్ దాడుల్లో అక్రమాలు బయటపెడతారా.. మూసి వేస్తారా అన్నది తేలాల్సి ఉంది. చిలమత్తూరు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం నుంచి తీసుకెళ్లిన రికార్డులను లోతుగా పరిశీలిస్తే భారీగా అవకతవకలు జరిగినట్లు సమాచారం. రిజిస్ట్రేషన్ల అధికారులది కూడా కొన్ని శాఖలను మ్యానేజ్ చేయడంలో అందివేసిన చేయి అని తెలుస్తోంది. అక్కడ కూడా అక్రమాలను బయటపెడతారో, లేదో.. చూడాలి. సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో పనిచేసే ఓ ప్రైవేటు వ్యక్తి రిజిస్ట్రేషన్ల శాఖలో ఉన్నతాధికారుల వాహనాల డ్రైవర్లకు నెలవారీగా ఫోన్ పేలో నగదు బదిలీ చేసినట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. మరికొంతమంది ప్రజాసమస్యలపై ఉద్యమాల పేరుతో వచ్చే నాయకులకు నగదు బదిలీ చేశారు. వీటిపై లోతుగా విచారణ చేపడితే అందరికీ కేసు చుట్టుకునేలా ఉంది. అధికారులు ఈ కేసును సవాల్‌గా తీసుకుని, నిజానిజాలు వెలికితీస్తారా.. మూసివేస్తారా.. అన్నది వేచిచూడాలి.

సత్యం వధ..?

టీటీడీ మాజీ ఏవీఎస్‌ఓ సతీష్ కుమార్ అనుమానాస్పద మృతి

- పరకామణిలో చోరీ కేసులో కీలక ఆధారం.. సతీష్
- ఆ కేసు విచారణకు గుంతకల్లు నుంచి తిరుపతికి పయనం
- గమ్యం చేరకనే ముగిసిన పోలీసు అధికారి ప్రయాణం
- తాడిపత్రి మండలం కోమలి వద్ద రైల్వే ట్రాక్ పక్కన మృతదేహం




ట్రాక్ పక్కన మృతదేహం.. పరిశీలిస్తున్న పోలీసు అధికారులు



శోక సంద్రంలో సతీష్ భార్య మమత

తిరుమల తిరుపతి దేవస్థానంలో అసిస్టెంట్ విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ ఆఫీసర్‌గా సేవలు అందించిన సతీష్ కుమార్ అనుమానాస్పద స్థితిలో మృతిచెందారు. గుంతకల్లులో జీఆర్పీ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న ఆయనకు టీటీడీ పరకామణిలో చోరీ కేసు విచారణకు రావాలని పిలుపు వచ్చింది. దీంతో రాయలసీమ ఎక్స్‌ప్రెస్‌లో గుంతకల్లు నుంచి గురువారం రాత్రి 12 గంటల సమయంలో తిరుపతికి బయలుదేరారు. గమ్యం చేరకనే, శుక్రవారం ఉదయాన తాడిపత్రి సమీపంలోని జుటూరు-కోమలి స్టేషన్ల మధ్య.. రైల్వే ట్రాక్ పక్కన అచేతనంగా కనిపించారు. పరకామణిలో చోరీ జరిగినట్లు ఆయన చేసిన ఫిర్యాదు ఆధారంగా వైసీపీ హయాంలో కేసు నమోదైంది. ఆ కేసును లోక్ అదాలత్‌లో రాజీ చేశారు. దీనిపై కొందరు కోర్టును ఆశ్రయించడంతో కేసు రీ ఓపెన్ అయింది. సీఐడీ దర్యాప్తు జరుగుతోంది. ఈ కేసులో కీలక ఆధారమైన పోలీసు అధికారి అనూహ్య మరణంతో 'సత్యం వధ' జరిగిందనే అనుమానాలు తలెత్తుతున్నాయి. రైలులో తెల్లవారు జామున 2 నుంచి 3 గంటల మధ్య అనుమానాస్పద సంఘటన జరిగినట్లు భావిస్తున్నారు. డీఐజీ షిమోషి, ఎస్పీ సతీష్ కుమార్ సహా పలువురు అధికారులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. కేసు దర్యాప్తు కోసం పదిహేనుదాకా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. (సమగ్ర వివరాలు మెయిన్‌లో..)


అబ్బో..



ఉదయం 8 గంటలైనా పొగమంచుతో లైట్లు వేసుకుని వెళ్తున్న ద్విచక్రవాహనదారులు

చలి తీవ్రమైంది. దీనికితోడు పొగమంచు కమ్మేస్తోంది. రొద్దం మండలం ఆర్. మరువపల్లిలో ఉదయాన్నే విపరీతమైన పొగమంచు కనిపించింది. ఎటుచూసినా పొగమంచే. ఉదయం 8గంటలైనా వీడలేదు. దీంతో దగ్గరకు వచ్చేవరకు ఒకరినొకరు కనిపించలేదు. వాహనదారులు ఉదయం కూడా లైట్లు వేసుకుని, హారన్ మోగిస్తూ వెళ్లారు.

-రొద్దం (ఆంధ్రజ్యోతి)





కనిపించని పొలాలు

వసతి గృహాలకు దుప్పట్లు

కొత్తచెరువు, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): జిల్లాలోని 57 వసతి గృహాల విద్యార్థులకు ప్రభుత్వం దుప్పట్లు, జంకానాలు సరఫరా చేసినట్లు అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ అధికారి గంగాధర్ శుక్రవారం తెలిపారు. విజయవాడ నుంచి జిల్లాకు గురువారం రాత్రి దుప్పట్లు, జంకానాల బండిళ్ల లారీల్లో వచ్చాయన్నారు. వాటిని కొత్తచెరువు బీసీ వసతిగృహంలో నిల్వ చేసినట్లు తెలిపారు. ఆ బండిళ్లను వసతిగృహాల వారిగా సరఫరా చేస్తున్నామన్నారు. ప్రస్తుతం జిల్లాలోని మడకశిర, హిందూపురం డివిజన్లలోని వసతి గృహాలకు దుప్పట్లు 6,006, జంకానాలు 5,044 సరఫరా అయ్యాయని తెలిపారు. ధర్మవరం, కదిరి డివిజన్లకు సరఫరా కావాల్సి ఉందన్నారు.



దుప్పట్ల బండిళ్లను పరిశీలిస్తున్న అధికారులు

చెరువులకు మహర్దశ..!

- మరమ్మతులకు రూ.200 కోట్లతో ప్రతిపాదనలు
- మారనున్న రూపురేఖలు
- నీటి వృథాకు చెక్
- నిల్వ పెంపు దిశగా అడుగులు



గంగులవాయి పాళ్యం వద్ద కాలువలో కంప చెట్లు, పూడిక పేరుకుపోయిన దృశ్యం

మడకశిర, నవంబరు14(ఆంధ్రజ్యోతి): వైసీపీ ఐదేళ్ల పాలనలో చెరువులపై తీవ్ర నిర్లక్ష్యం చూపారు. పూడిక తీసింది లేదు, కంపచెట్లు తొలగించింది లేదు. కనీసం చెరువు కట్టపై గంపెడు మట్టి వేసింది లేదు. దీంతో చెరువులు దెబ్బతిన్నాయి. చెరువులు, కాలువల్లో కంపచెట్లు, పూడిక పేరుకుపోయింది. దీంతో చెరువుల్లో నీటి నిల్వ సామర్థ్యం తగ్గిపోయింది. తూములు దెబ్బతిన్నాయి. దీంతో నీరు వృథాగా పోతోంది. వెరసి.. చెరువు ఆయకట్టు భూముల్లో పంటలు వేసుకోలేని దుస్థితి దాపురించింది. కూటమి ప్రభుత్వం.. చెరువులు, వాటి కాలువలపై దృష్టిపెట్టింది. మరమ్మతులకు చర్యలు చేపట్టింది. జిల్లాలో చెరువులు, కాలువల మరమ్మతులకు ఏకంగా ఆర్ఆర్ఆర్ కింద రూ.200 కోట్లతో ప్రతిపాదనలు పంపారు. మడకశిర నియోజకవర్గంలోనే 68 చెరువులకు రూ.76 కోట్లతో ఇరిగేషన్ శాఖ అధికారులు ప్రతిపాదనలు పంపారు. నిధులు మంజూరవగానే పనులు ప్రారంభింపజేస్తామని అధికారులు చెబుతున్నారు. మరమ్మతులతో చెరువులకు మహర్దశ పట్టనుంది. వాటి రూపురేఖలే మారిపోనున్నాయి. చెరువుల్లో నీటి నిల్వ సామర్థ్యం పెరిగి.. ఆయకట్టులో పంటలు సాగుచేసుకోవచ్చని అన్నదాతలు ఆనంద పడుతున్నారు. భూగర్భ జలాలు పెరిగి బోరుబావుల్లో నీటిమట్టాలు పెంపొందుతాయంటున్నారు. తాగు, సాగునీటికి ఇబ్బందులు ఉండవని చెబుతున్నారు.



అగళి మండలం ఇరిగేపల్లి చెరువు మరువ వద్ద దెబ్బతిన్న రాళ్ల పరుపు

ప్రతిపాదనలు పంపాం

మడకశిర నియోజకవర్గంలో చెరువుల మరమ్మతులకు ఆర్ఆర్ఆర్ కింద రూ.76 కోట్లతో ప్రతిపాదనలు పంపాం. నిధులు మంజూరైన వెంటనే పనులు చేపడతాం.

-తిరుమలేశ్వర రెడ్డి, డీఈఈ, ఇరిగేషన్ శాఖ

ఇంకెప్పుడు..?

- మొక్కజొన్న కొనుగోళ్లపై తీవ్ర నిర్లక్ష్యం.. గత నెల రెండో వారంలోనే ప్రతిపాదనలు
- కోతలు పూర్తైనా ఏర్పాటుకాని కొనుగోలు కేంద్రాలు
- అనుమతులు కూడా ఇవ్వని వైనం
- బయట మార్కెట్‌లో అమ్ముకుంటున్న రైతులు

6

సేవే పరమార్థం..

120 దేశాల్లో సత్యసాయి సేవాదళ్ కార్యక్రమాలు

- తిరుమల వలంటరీ వ్యవస్థకు స్ఫూర్తి
- ప్రకృతి విపత్తుల సమయంలో బాధితులకు అండగా..


శిక్షణలో పాల్గొన్న సేవాదళ్ సభ్యులు

పుట్టపర్తి, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): 'ప్రార్థన చేసే పెదవుల కన్నా.. సేవ చేసే చేతులే మిన్న' అన్న సత్యసాయి బాబా బోధనలే మార్గదర్శకాలయ్యాయి. సేవే పరమార్థంగా పురుడు పోసుకున్న శ్రీసత్యసాయి సేవాదళ్ ప్రపంచ వ్యాప్తంగా సేవా కార్యక్రమాలు చేపడుతోంది. నిత్యం అనాథలు, అభాగ్యులకు అండగా నిలుస్తోంది. సత్యసాయి బాబా సేవే లక్ష్యంగా 1962లో శ్రీ సత్యసాయి సేవాదళ్‌ను స్థాపించారు. నాటి నుంచి 63 ఏళ్లుగా సత్యసాయి భక్తులు సేవాదళ్‌గా ఏర్పడి సేవలు చేస్తున్నారు.

120 దేశాల్లో సేవలు

120 దేశాల్లో సత్యసాయి సేవాదళ్‌గా ఏర్పడి భక్తులు.. సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. అమెరికా, జర్మనీ, ఇంగ్లండ్, ఆస్ట్రేలియా, శ్రీలంక, చైనా, సింగపూర్, దక్షిణాఫ్రికా తదితర దేశాల్లో అక్కడి సత్యసాయి భక్తులే సేవాదళ్‌లో సభ్యులుగా చేరి సేవాకార్యక్రమాలను నిర్వహిస్తుంటారు. ప్రకృతి విపత్తులు సంభవించినపుడు తామున్నామంటూ బాధితులకు అండగా నిలుస్తున్నారు. శ్రీలంక, జపాన్ దేశాల్లో సునామీ వచ్చినపుడు సేవాదళ్.. బాధితులకు అండగా నిలిచింది. 2000లో గుజరాత్ భూకంపం, అస్సాం, విజయవాడ వరదల సమయంలో బాధితులకు సేవాదళ్ అందించిన సేవలు ఎనలేనివి.


సేవాదళ్ సభ్యులకు సర్టిఫికెట్లను పంపిణీ చేస్తున్న ఏపీ సేవాదళ్ అధ్యక్షుడు లక్ష్మణరావు

సేవకు ప్రతిరూపం

ఆపదలో ఉన్నవారికి సేవలు అందించడంలో సత్యసాయి సేవాదళ్‌కు ప్రత్యేక గుర్తింపు ఉంది. ఉచిత విద్య, వైద్యం, తాగునీరు, గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్యం, రహదారుల నిర్మాణ పనులు చేస్తుంటారు. యువతకు ఉపాధి అవకాశాలు చూపేందుకు సాంకేతిక శిక్షణ ఇస్తుంటారు. పేదలకు స్వయం ఉపాధి కోసం పనిముట్లను సైతం పంపిణీ చేస్తారు. అన్నదాన కార్యక్రమాలు చేపడతారు. భజనలు, నగర సంకీర్తనలు, నామస్మరణ, ఆధ్యాత్మిక ఉపన్యాసాలు, మానవతా విలువలు తెలియజేయడం, భారతీయ సంస్కృతిపై యువతకు శిక్షణ ఇస్తుంటారు.

ప్రపంచంలోనే అతిపెద్ద సేవాసంస్థ

ప్రపంచంలో ఏ సంస్థకు లేనంతమంది సభ్యులు సత్యసాయి సేవాదళ్‌కు ఉన్నారనడంలో అతిశయోక్తి లేదు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న సేవాసంస్థల సభ్యుల సంఖ్య కోటికిపైగానే ఉంటుందని తెలుస్తోంది. ప్రతి ప్రాంతం, జిల్లా, రాష్ట్రం, దేశం సేవాసంస్థల కన్వీనర్ల ఆధ్వర్యంలో సేవాకార్యక్రమాలు కొనసాగుతుంటాయి.

తిరుమలలో వలంటీర్ వ్యవస్థకు స్ఫూర్తి


శ్రీసత్యసాయి సేవాదళ్ తరహా వలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీకారం చుట్టింది. గతంలో దేవస్థానం సభ్యులకు సత్యసాయి సేవాసంస్థల సభ్యులు శిక్షణ ఇచ్చారు. సేవాదళ్‌ను స్ఫూర్తిగా తీసుకుని తిరుమలలో వలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేశారు.


వేల సంఖ్యలో రానున్న సభ్యులు

సత్యసాయి బాబా శతజయంతి వేడుకల్లో భక్తులకు అవసరమైన అందించడానికి రాష్ట్రం, దేశం, ప్రపంచం నలుమూలల నుంచి వేలాదిమంది సత్యసాయి సేవాదళ్ సభ్యులు ప్రశాంతి నిలయం చేరుకుంటారు. 12రోజులపాటు ప్రశాంతి నిలయంలో నారాయణ సేవ, ఉచిత వైద్య శిబిరాలు, వృద్ధుల తరలింపు, పారిశుధ్య పనులు చేపడతారు.

అందరూ సమానమే..

సామాన్యుల నుంచి అత్యున్నత హోదా కలిగిన అధికారులు, కార్పొరేట్ సంస్థల అధినేతలు సైతం సేవాదళ్‌లో సభ్యులుగా ఉన్నారు. వీరిలో ఏ మాత్రం హోదా, డబ్బు, పదవి ఉందన్న గర్వం కనిపించదు. సత్యసాయి బోధనలే పరమావధిగా భావించి అవసరమైన వారికి అన్ని సేవలు అందిస్తారు. నిత్యం ప్రశాంతి నిలయం, దర్శనం హాలు, విద్యాసంస్థలు, ఆస్పత్రుల్లో సేవలందిస్తున్నారు. ప్రశాంతి నిలయంలో ప్రతి 15 రోజులకు కుమార సేవాసభ్యులు మారుతూ ఉంటారు. ఒక ప్రాంతం సభ్యులు 15 రోజులు సేవ చేసిన అనంతరం వారి ప్రాంతాలకు తిరిగి వెళ్తారు. తరువాత మరో ప్రాంతం నుంచి వచ్చిన సభ్యులు సేవల్లో చేరిపోతారు. ఈ ప్రక్రియ నిత్యం కొనసాగుతూ ఉంటుంది.





సత్యసాయిబాబాతో 1968లో కొత్తచెరువు జడ్పీ ఉన్నతపాఠశాల విద్యార్థులు (వలంటీర్లు)

రాయలసీమలో మొట్టమొదటి ఐ క్యాంప్

సత్యసాయిబాబా.. ప్రజలకు అందిస్తున్న సేవా కార్యక్రమాలలో భాగంగా 1968లోనే ప్రపంచ ప్రఖ్యాత చేతి కంటి ఆపరేషన్ నిపుణుడు డాక్టర్ మురుగప్పమోడీ ఆధ్వర్యంలో రాయలసీమలోనే మొట్టమొదటి ఐ క్యాంపు నిర్వహించారు. ఈ ఐ క్యాంపునకు వచ్చిన ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొత్తచెరువు జడ్పీ ఉన్నత పాఠశాలకు పదో తరగతి విద్యార్థులు 30 మంది వలంటీర్లుగా సేవలందించారు. వాటిని గమనించిన సత్యసాయిబాబాజ విద్యార్థులు, డాక్టర్ మురుప్పమోడీతో కలిసి ఫొటోను తీయించుకున్నారు.

– ఆంధ్రజ్యోతి, ధర్మవరం/కొత్తచెరువు

బాబాకు నేతాజీ అభినందన



ధర్మవరం/కొత్తచెరువు, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): భారతదేశ స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసిన నేతాజీ సుభాష్‌చంద్రబోస్ 1942లో బుక్కపట్నం గ్రామానికి వచ్చినట్లు చెబుతూ సత్యసాయిబాబా 2007లో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రసంగించిన ఆడియో ప్రస్తుతం సోషల్ మీడియా ద్వారా వెలుగులోకి వచ్చింది. బుక్కపట్నం ప్రాంతానికి చెందిన ఎంకే దాసప్ప, గణేనాయక్‌లు పేద ప్రజల కోసం కమ్యూనిస్టులుగా మారి భూస్వాములు, బ్రిటీష్ వారిని ఎదిరించి పోరాటాలు చేశారు. వారి పోరాటం గురించి తెలుసుకుని, వారిని కలవడానికి 1942లో సుభాష్‌చంద్రబోస్ బుక్కపట్నం విచ్చేశారు. ఆ సమయంలో సత్యసాయిబాబా ఆధ్యాత్మిక ప్రసంగాలు విన్న నేతాజీ, సత్యసాయిబాబాను కలవడానికి వస్తున్నానని అంతరంగికుల ద్వారా కబురు పంపారు. ఇక్కడ నేతాజీ ఉండటానికి సరైన వసతి లేదని, తానే బుక్కపట్నం వస్తానని బాబా తిరిగి కబురు పంపారు. దీంతో సుభాష్ చంద్రబోస్ తన కారును పుట్టపర్తికి పంపి బాబాను బుక్కపట్నం రప్పించారు. సత్యసాయిబాబాను చూసిన నేతాజీ ఆలింగనం చేసుకుని 'చిన్నవయస్సులోనే ఆధ్యాత్మిక సందేశాలతో ప్రజలను చైతన్య పరుస్తున్నారు. మీ సేవలు, ప్రసంగాలు దేశప్రజలకు ఎంతో ఉపయోగమని' అభినందించినట్లు ఆ ప్రసంగంలో తెలియజేశారు. భారతదేశ స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసిన గొప్ప వీరుడు సుభాష్ చంద్రబోస్ అని, ఆయన పోరాటంతోనే స్వాతంత్ర్యం సిద్ధించిందని సత్యసాయిబాబా ఆ సమయంలో తెలిపారు.

పుట్టపర్తిలో కార్డెన్ సెర్చ్


పుట్టపర్తిలో ప్రజలకు సూచనలిస్తున్న ఎస్పీ సతీష్‌కుమార్

పుట్టపర్తిరూరల్, నవంబరు14(ఆంధ్రజ్యోతి): సత్యసాయిబాబా శతజయంతి వేడుకలను పురస్కరించుకుని ఎస్పీ సతీష్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీసు యంత్రాంగం భారీస్థాయిలో కార్డెన్ సెర్చ్ నిర్వహించింది. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని కర్ణాటకనాగేపల్లి, పెద్దబజార్, సాయినగర్, చిత్రావతి రోడ్డు గుట్ట, ప్రశాంతిగ్రాంలోని ప్రతిఇంటినీ తనిఖీ చేశారు. ఎస్పీ ఆధ్వర్యంలో ఐదుగురు డీఎస్పీలు, 15 మంది సీఐలు, 25 మంది ఎస్‌ఐలు, 250 మంది స్పెషల్‌పార్టీ పోలీసులతో సోదాలు నిర్వహించారు. వివిధ రాష్ట్రాలు, దేశాల నుంచి వచ్చిన వ్యక్తుల వివరాలను సేకరించారు. రౌడీషీటర్లు, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారి ఇళ్లను పరిశీలించారు. తనిఖీల్లో డ్రోన్, బాడీవోర్న్ కెమెరాలు, మొబైల్ స్కానింగ్ డివైజ్‌లు, ఫింగర్‌ప్రింట్ స్కానర్లను ఉపయోగించారు.

50 వాహనాలు సీజ్

కార్డెన్ సెర్చ్‌లో నంబరు ప్లేట్లు, సరైన రికార్డులులేని 50వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ తెలిపారు. రికార్డులు చూపి వాహనాలను తీసుకెళ్లాలన్నారు. లేదంటే 102 సీఆర్‌సీసీ కింద కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. రాత్రివేళల్లో అల్లర్లు, గొడవలుచేస్తే రౌడీషీట్లు తెరుస్తామన్నారు. బాబా శతజయంతి వేడుకల నేపథ్యంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చి స్థానికంగా లాడ్జీలు, హోటళ్లలో బసచేస్తున్నవారిపై ప్రత్యేకనిఘా ఉంచామన్నారు. లాడ్జి యజమానులు.. ప్రతిఒక్కరి వివరాలు తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు. కార్డెన్ సెర్చ్‌లో డీఎస్పీలు విజయ్‌కుమార్, నరసింగప్ప, శివనారాయణస్వామి, హేమంత్‌కుమార్, మహేశ్, ఏఆర్ డీఎస్పీ శ్రీనివాసులు, ఎస్పీ సీఐ వెంకటేశ్వర్లు, పోలీసు సిబ్బంది, స్పెషల్‌పార్టీ బృందాలు పాల్గొన్నాయి.


ఇంటింటా తనిఖీలు నిర్వహిస్తున్న డీఎస్పీ విజయ్‌కుమార్, స్పెషల్‌పార్టీ పోలీసులు

సితార వాయిద్యం.. భక్త సమ్మోహనం..

(5వ పేజీ తరువాయి)

నియమించారు.

వీఐపీల రాకకు ప్రత్యేక ఏర్పాట్లు

- ఈనెల 19 నుంచి 23వ తేదీ వరకు ప్రధాన మంత్రి, రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్రమంత్రులు, గవర్నర్లు, రాష్ట్రమంత్రులు, ఎమ్మెల్యేలు పుట్టపర్తికి రానుండడంతో అందుకనుగుణంగా ప్రత్యేక మార్గాలు, రవాణా సౌకర్యాలు సిద్ధం చేశారు.
- భద్రత కోసం 5000 మంది పోలీసులను నియమించారు.
- పుట్టపర్తి చుట్టుపక్కల 250 నిఘా కెమెరాలు ఏర్పాటు చేశారు.

17 నుంచి శిల్పారామంలో సాంస్కృతిక కార్యక్రమాలు

సత్యసాయిబాబా శతజయంతి వేడుకల సందర్భంగా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ఈనెల 17 నుంచి 23వ తేదీ వరకు పుట్టపర్తిలోని శిల్పారామంలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ శ్యాంప్రసాద్ ప్రకటనలో తెలిపారు. రోజూ సాయంత్రం 5.30 నుంచి రాత్రి 8.30 గంటల వరకు ప్రముఖ కళాసంస్థల ఆధ్వర్యంలో ప్రదర్శనలు ఉచితంగా నిర్వహిస్తామన్నారు. ఈనెల 15 నుంచి 25వ తేదీ వరకు డ్వాక్రాబజార్ ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

నేడు కేంద్రమంత్రి పీయూష్ గోయల్ రాక

కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ శనివారం పుట్టపర్తి రానున్నారు. మధ్యాహ్నం 2 గంటలకు విశాఖపట్నం నుంచి ప్రత్యేక విమానంలో బయలుదేరి 3 గంటలకు పుట్టపర్తి విమానాశ్రయం చేరుకుంటారు. అనంతరం ప్రశాంతి నిలయానికి చేరుకుని, సత్యసాయి శతజయంతి ఉత్సవాల్లో



ఆయన పాల్గొంటారు. ఆ తర్వాత ముంబైకి బయలుదేరి వెళ్తారు.

పరిష్కార వేదిక రద్దు



సత్యసాయిబాబా శతజయంతి ఉత్సవాల నేపథ్యంలో ఈనెల 17న నిర్వహించాల్సిన ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ శ్యాంప్రసాద్ ప్రకటనలో తెలిపారు. జిల్లా ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని కోరారు.

భక్తుల కోసం టోల్ ఫ్రీ నంబరు

పుట్టపర్తికి వచ్చే యాత్రికులు సమాచారం, సహాయం కోసం 18002335598 టోల్ ఫ్రీ నంబరు ఏర్పాటు చేశారు.

అడ్వాన్స్‌డ్ ఎండోస్కోపీ పరికరం ప్రారంభం

సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో రూ.2.45 కోట్ల విలువైన అడ్వాన్స్‌డ్ ఎండోస్కోపీ పరికరాన్ని సత్యసాయి సెంట్రల్ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ ఆర్‌జె రత్నాకర్ శుక్రవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. రోగులకు అధునాతన వైద్యసేవలు అందించడానికి ఆధునిక పరికరాన్ని అందుబాటులోకి తెచ్చామన్నారు. పేగులో ఇన్ఫెక్షన్లను సులభంగా గుర్తించి, వైద్యసేవలు అందించడానికి ఇది ఉపయోగపడుతుందని ఆస్పత్రి డైరెక్టర్ డాక్టర్ గురుమూర్తి పేర్కొన్నారు.



నారాయణ సేవకు క్యూలైన్‌లో నిల్చున్న మహిళలు, ప్రసాదం స్వీకరిస్తున్న భక్తులు

సర్వం సిద్ధం: కలెక్టర్

సత్యసాయి శతజయంతి ఉత్సవాల విజయవంతానికి సర్వం సిద్ధం చేసినట్లు కలెక్టర్ శ్యాంప్రసాద్ తెలిపారు. పుట్టపర్తిలో నూతనంగా ఏర్పాటుచేసిన కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను శుక్రవారం సందర్శించారు. ఆయన మాట్లాడుతూ.. పుట్టపర్తికి వచ్చే భక్తులు, యాత్రికుల కోసం విస్తృత స్థాయిలో రవాణా సదుపాయాలు కల్పించామన్నారు. అనంతరం రైల్వే స్టేషన్‌ను పరిశీలించారు. అక్కడి సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు.


పుట్టపర్తి రైల్వేస్టేషన్‌లో భక్తులతో మాట్లాడుతున్న కలెక్టర్

రేపు సహకార ఉద్యోగుల ఎన్నికలు

అనంతపురం క్లాక్‌టవర్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): ఏపీ ప్రభుత్వ సహకార ఉద్యోగుల జిల్లా కమిటీ ఎన్నికలు ఈనెల 16న సుభాష్‌రోడ్డులోని ఎన్టీఆర్ సహకారభవన్ ప్రాంగణంలో నిర్వహించనున్నట్లు ఎన్నికల అధికారి సీనియర్ ఇన్‌స్పెక్టర్ కోటగుడ్డం లీలా తెలిపారు. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు పోలింగ్ జరుగుతుందని, వెంటనే ఓట్ల లెక్కింపు, ఫలితాల ప్రకటన ఉంటుందని తెలిపారు. ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నామని, బ్యాలెట్ పద్ధతిలో పోలింగ్ ఉంటుందన్నారు. పోలింగ్ బూత్‌లోకి మొబైల్ ఫోన్లను అనుమతించమనీ, సభ్యులు గమనించాలని కోరారు.

ఇంకెప్పుడు..?

మొక్కజొన్న కొనుగోళ్లపై తీవ్ర నిర్లక్ష్యం.. గత నెల రెండో వారంలోనే ప్రతిపాదనలు

- కోతలు పూర్తైనా... ఏర్పాటుకాని కొనుగోలు కేంద్రాలు
- అనుమతులు కూడా ఇవ్వని వైనం
- బయట మార్కెట్‌లో అమ్ముకుంటున్న రైతులు



బెళుగుప్ప మండలం రమనేపల్లిలో ఆరబోసిన మొక్కజొన్న పంట

అనంతపురం అర్బన్/బెళుగుప్ప, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): మొక్కజొన్న రైతులకు కష్టకాలం వచ్చింది. గతనెల మొదటి వారం నుంచి కోతలు పూర్తై.. పంట చేతికొస్తున్నా.. ప్రభుత్వం మద్దతు ధరతో మొక్కజొన్న కొనుగోలు చేయడంపై దృష్టి సారించకపోవడం గమనార్హం. మొక్కజొన్న క్వింటాల్ మద్దతు ధర రూ.2400గా ప్రకటించింది. అక్టోబరు రెండో వారంలోనే మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల ఏర్పాటు కోసం జిల్లా అధికారులు.. ఏపీ మార్క్‌ఫెడ్ ఎండీకి లేఖ పంపారు. అక్కడి నుంచి ప్రభుత్వానికి ఫైల్ పంపినట్లు సమాచారం. రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులకు లేఖ పంపి నెల రోజులు దాటినా నేటికీ అనుమతులు మంజూరు చేయకపోవడం విమర్శలకు తావిస్తోంది.

కోతలు ప్రారంభమయ్యాక తగ్గిన ధర

ఈ ఏడాది ఖరీఫ్‌లో బోరుబావుల కింద జిల్లాలో మొక్కజొన్న సాగుచేశారు. జిల్లావ్యాప్తంగా 42వేల హెక్టార్లలో పంట పెట్టారు. ఈసారి 1.50 లక్షల మెట్రిక్ టన్నులకుపైగా దిగుబడి వచ్చినట్లు అంచనా. అక్టోబరు ప్రారంభం నుంచి పంట కోతలు మొదలు పెట్టారు. అక్టోబరు రెండోవారానికే 95 శాతం కోతలు పూర్తయ్యాయి. తుఫాన్, వరుస వర్షాలతో కొన్ని ప్రాంతాల్లో కోతలు వాయిదా వేసుకున్నారు. అలాంటి రైతులు ఈనెల మొదటి వారంలో పంట కోత కోశారు. పంట కోతల ప్రారంభంలో మొక్కజొన్న క్వింటా ధర రూ.2300 పలికింది. కోతలు పెరిగే కొద్దీ ధర తగ్గుతూ వచ్చింది. కొందరు దళారులు కుమ్మక్కై ధరను తగ్గించి, రైతులను దోపిడీ చేస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం క్వింటా ధర రూ.1700కి పడిపోయింది.

ప్రభుత్వం స్పందించేనా..!

గతేడాది ఎకరాకు 30 నుంచి 35 క్వింటాళ్ల దాకా దిగుబడి వచ్చింది. ఈసారి కొన్ని ప్రాంతాల్లో 15 నుంచి 20 క్వింటాళ్లు, మరికొన్నిచోట్ల 20 నుంచి 25 క్వింటాళ్లదాకా దిగుబడి వచ్చింది. గతేడాదితో పోలిస్తే ఈసారి మొక్కజొన్న పంట దిగుబడి తగ్గింది. అవసరంలేని సమయంలో వరుసగా వర్షాలు కురవడం.. ప్రతికూల వాతావరణ పరిస్థితుల నేపథ్యంలోనే దిగుబడి తగినట్లు రైతులు వాపోతున్నారు. దిగుబడి తగ్గడానికితోడు ధరలు పడిపోవడంతో రైతులు మరింత నష్టపోయే ప్రమాదం ఉంది. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో కొందరు రైతులు తప్పని పరిస్థితుల్లో బయట మార్కెట్‌లో తక్కువ ధరకే పంట ఉత్పత్తులను అమ్ముకుంటున్నారు. మరి కొందరు ప్రభుత్వం మద్దతు ధరతో కొనుగోలు చేయకపోతుందా..? అని ఆశతో ఎదురుచూస్తున్నారు. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు తక్షణమే అనుమతులు మంజూరు చేయాల్సిన అవసరం ఉంది.

ధరలేక నష్టపోతున్నాం..



రెండున్నర ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేశా. పంట కోత సమయంలో ధర బాగానే ఉండింది. రోజుల వ్యవధిలో ధర భారీగా తగ్గించారు. బయట వ్యాపారులు క్వింటా రూ.1700కి అడుగుతున్నారు. ప్రభుత్వం మద్దతు ధర రూ.2400 ప్రకటించడంతో ఎంతో ఆశలు పెట్టుకున్నాం. అడవుల్లో ఆరబెట్టుకుని ఉంటున్నాం. మద్దతు ధరతో ప్రభుత్వమే పంటను కొనుగోలు చేసి ఆదుకోవాలి.

– రైతు ఈరన్న, రమనేపల్లి, బెళుగుప్ప మండలం

తక్షణమే కొనుగోలు చేయాలి



మొక్కజొన్న పంట ఉత్పత్తులను ప్రభుత్వం తక్షణమే మద్దతు ధరతో కొనుగోలు చేయాలి. గతనెల మొదటి వారం నుంచే పంట కోతలు పూర్తై.. చేతికొస్తోంది. ఇప్పటికే పంట కోతలు వందశాతం పూర్తయ్యాయి. ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామని జిల్లా అధికారులు చెబుతున్నారు. కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు అనుమతులు రాలేదు. జిల్లాలో పరిస్థితిని అర్థం చేసుకుని, తక్షణమే మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసి, రైతులకు మద్దత ధర కల్పించాలి. లేకపోతే ఈసారి రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉంది.

– మధుసూదన్, ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు

ప్రతిపాదనలు పంపించాం..

జిల్లాలో మొక్కజొన్న కొనుగోలు చేసేందుకు ఇప్పటికే ఏపీ మార్క్‌ఫెడ్ ఎండీకి ప్రతిపాదనలు పంపించాం. అక్కడి నుంచి ప్రభుత్వానికి కూడా నివేదికలు వెళ్లాయి. త్వరలోనే అనుమతులు వచ్చే అవకాశం ఉంది. ప్రభుత్వం నుంచి అనుమతులు రాగానే.. రైతు సేవాకేంద్రాల్లో రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభించి, మొక్కజొన్న పంట కొనుగోలు చేసేలా చర్యలు తీసుకుంటాం.

– పెన్నేశ్వరి, ఏపీ మార్క్‌ఫెడ్ డీఎం

జేఎన్‌టీయూలో ఘనంగా నెహ్రూ జయంతి


నెహ్రూ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వీసీ, రిజిస్ట్రార్

అనంతపురంరూరల్, నవంబరు14(ఆంధ్రజ్యోతి): జేఎన్‌టీయూ పరిపాలన భవనం, ఇంజనీరింగ్ కళాశాలలో దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా పరిపాలన భవనంలో వీసీ సుదర్శనరావు, రిజిస్ట్రార్ కృష్ణయ్య తదితరులు.. నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. ఇంజనీరింగ్ కళాశాలలోని నెహ్రూ విగ్రహానికి నివాళులు అర్పించారు. వీసీ మాట్లాడుతూ.. నెహ్రూ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలన్నారు. ఆయనలోని విశిష్ట వ్యక్తిత్వం, సమయపాలన, ప్రతిఒక్కరూ అలవర్చుకోవాలన్నారు. ఇంజనీరింగ్ కళాశాలలో ప్రిన్సిపాల్ చెన్నారెడ్డి, ఆధ్వర్యంలో నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. కార్యక్రమంలో డైరెక్టర్లు, ఆచార్యులు పాల్గొన్నారు.

చీనీ టన్ను రూ.17వేలు

అనంతపురం రూరల్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): అనంత వ్యవసాయ మార్కెట్లో శుక్రవారం సీజనల్ చీనీకాయలు టన్ను గరిష్ఠంగా రూ.17వేలతో అమ్ముడుపోయినట్లు మార్కెట్ ఎంపిక శ్రేణికార్యదర్శి, మార్కెటింగ్ శాఖ ఏడీ రాఘవేంద్రకుమార్ తెలిపారు. అలాగే కనిష్ఠంగా రూ.7వేలు, సరాసరి ధర రూ.14వేలు పలికాయన్నారు.

క్రైం కార్నర్

భర్తను రెచ్చగొట్టినందుకే హత్య


మాట్లాడుతున్న సీఐ మహానంది, ఎస్ఐలు శివ, మహేష్

బెళుగుప్ప, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని బీసీ కాలనీలో మహిళ శాంతి హత్యకు సంబంధించి ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు సీఐ మహానంది శుక్రవారం తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐలు, ట్రైనీ ఎస్ఐ మహేష్‌తో కలిసి ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ మృతురాలి బంధువు హరి ఫిర్యాదు మేరకు... అదేకాలనీలో ఉన్న పాల తిప్పేస్వామి శాంతి వెంటపడి వేధిస్తుండేవాడు. పలుమార్లు హెచ్చరించినా మార్పు రాలేదు. గురువారం ఇంట్లోకి చొరబడి అత్యాచారానికి యత్నించాడు. శాంతి కేకలు వేయడంతో తామంతా వెళ్లగా తిప్పేస్వామి పరిగెత్తాడు. ఇది చూసిన తిప్పేస్వామి కొడుకు జయసింహ వివాహేతర సంబంధం అంటగడుతూ శాంతి భర్త ఆంజనేయులుకు ఫోన్‌చేసి రెచ్చగొట్టాడు. దీంతో క్షణికావేశంతో భార్యను అనుమానించి కొడవలితో దారుణంగా హత్యచేశాడు. పాల తిప్పేస్వామి, జయసింహ, ఆంజనేయులుపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

పొలాల్లో గుర్తుతెలియని మృతదేహం


గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం

గార్లదిన్నె, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఎగువపల్లి సమీపాన 44వ జాతీయ రహదారి పక్కనే పొలా ల్లో శుక్రవారం గుర్తుతెలియని శవం పడి ఉన్నట్లు ఎస్ఐ మహమ్మద్‌గౌస్ బాషా తెలిపారు. గ్రామస్థులు గుర్తించి, పోలీసులకు సమాచారం అందించారు. ఎస్ఐ ఘటనాస్థలాన్ని పరిశీలించారు. మృతుడి వయసు 40 ఏళ్లు ఉంటుందన్నారు. అతడు నీలం టీషర్టు, తెల్లటి జీన్స్ ప్యాంటు ధరించినట్లు తెలిపారు. అతడి ఆచూకీ తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. అనంతరం మృతదేహాన్ని అనంతపురం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

అనంత ఆర్ట్స్ కాలేజీ హవా

- ఎస్కేయూ అంతర్ కళాశాలల టోర్నీ


బ్యాడ్మింటన్ విజేత అనంతపురం ఆర్ట్స్ కళాశాల జట్టుకు ట్రోఫీ అందజేస్తున్న ప్రిన్సిపాల్, అధ్యాపకులు

కళ్యాణదుర్గం/అనంతపురం క్లాక్‌టవర్, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): స్థానిక ఎస్వీజీఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం అంతర్ కళాశాలల గ్రూప్ బి క్రీడా పోటీల్లో అనంతపురం ఆర్ట్స్ కాలేజీ విద్యార్థులు సత్తాచాటారు. శుక్రవారం ముగిసిన ఈ పోటీల్లో బ్యాడ్మింటన్, కబడ్డీ విభాగాల్లో విజేతగా, బాస్కెట్ బాల్ రన్నరప్‌గా ఆర్ట్స్ కాలేజీ జట్లు నిలిచాయి. అనంతపురం ఎస్ఎస్‌బీఎన్ జట్లు బాస్కెట్ బాల్ విజేతగా, బ్యాడ్మింటన్ రన్నరప్‌గా నిలిచాయి. విజేతలకు ఎస్వీజీఎం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ హర్షలత, పీడీ, నిర్వాహక కార్యదర్శి జయరామప్ప శుక్రవారం ట్రోఫీలు అందజేశారు.

జాతీయ పోటీలకు కేజీబీవీ విద్యార్థులు


పతకాలు సాధించిన విద్యార్థినులను అభినందిస్తున్న ఎస్ఓ ఉమాదేవి

కూడేరు, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): జాతీయస్థాయిలో జరిగే కురాష్ పోటీలకు కూడేరు కేజీబీవీ విద్యార్థినులు ఎంపికయ్యారు. 69వ స్కూల్ గేమ్స్‌లో భాగంగా అండర్ 14, 17, 19 విభాగంలో అంతర్ రాష్ట్ర కురాష్ పోటీలు అనంతపురం సమీపంలోని మాంటిస్సోరి స్కూల్‌లో నిర్వహించారు. ఈ నెల 8, 9 తేదీల్లో జరిగిన పోటీల్లో కేజీబీవీ విద్యార్థినులు 12 మంది పాల్గొన్నారు. ఇందులో అక్షిత, కీర్తన, మనీష, లావణ్య, వరలక్ష్మి, లోకేశ్వరి, పూజిత, గోపిక పోటీల్లో సత్తా చాటి బంగార పతకాలు సాధించగా, మరో నలుగురు కాస్యం సాధించారు. దీంతో బంగారు పతకాలు సాధించిన 8మంది జాతీయ స్థాయి క్రీడలకు ఎంపికైనట్లు ఎస్ఓ ఉమాదేవి తెలిపారు. డిసెంబరు 16 నుంచి 21 వరకు ఉత్తరప్రదేశ్‌లోని సహరన్‌పూర్‌లో జరిగే పోటీల్లో పాల్గొంటారని చెప్పారు. అంతర్ రాష్ట్ర కబడ్డీ పోటీలకు భానుశ్రీ, అక్షిత, ప్రియా, నవ్యశ్రీ ఎంపికైనట్లు తెలిపారు.

ఆంధ్రా జట్టు ప్రాబబుల్స్‌కు నలుగురు..


సాత్విక్


ఆదినారాయణరెడ్డి


సంజయ్‌కుమార్


దేవాన్ష్

అనంతపురం క్లాక్‌టవర్, నవంబరు14(ఆంధ్రజ్యోతి): ఆంధ్రా అండర్-16 మల్టీడే క్రికెట్ జట్టు ప్రాబబుల్స్‌లో జిల్లాకు చెందిన నలుగురికి చోటు దక్కింది. సాత్విక్, ఆదినారాయణరెడ్డి, సంజయ్‌కుమార్, దేవాన్ష్ ఎంపికయ్యారు. వీరు ఈనెల 15వతేదీ నుంచి మంగళగిరిలో నిర్వహించే రాష్ట్ర జట్టు సెలెక్షన్ మ్యాచ్‌లు ఆడతారన్నారు. వారికి పలువురు అభినందనలు తెలిపారు.

సెన్సర్ గుబులు !

- డ్రైవింగ్ టెస్టుకు జిల్లా కేంద్రంలో తగ్గిన దరఖాస్తులు
- యూనిట్ కార్యాలయాలకు పెరుగుతున్న వైనం

అనంతపురం టౌన్, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): డ్రైవింగ్ లైసెన్స్ కావాలనుకునేవారికి సెన్సర్ గుబులు పట్టుకుంది. జిల్లా కేంద్రంలోని రవాణాశాఖ కార్యాలయంలో ప్రధానంగా ఈ సమస్య కనిపిస్తోంది. గతంలో మ్యానువల్ పద్ధతిలో బ్రేక్ ఇన్‌స్పెక్టర్ సమక్షంలో డ్రైవింగ్ టెస్ట్ చేసేవారు. 2022 డిసెంబరు 19 నుంచి రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లోని రవాణాశాఖ కార్యాలయాల్లో ఆటోమేటెడ్ డ్రైవింగ్ టెస్టింగ్ ట్రాక్‌ను సెన్సర్ విధానంలో అమలులోకి తీసుకువచ్చారు. ఇందులో కెమెరాలు, సెన్సర్లు ప్రధాన భూమిక పోషిస్తాయి. ఈ విధానంలో వాహన చోదకుడు బైక్ లేదా కారు నడిపే సమయంలో ఏ చిన్న తప్పిదం చేసినా దానిని కెమెరాలు పసిగట్టి డ్రైవింగ్ టెస్ట్‌లో ఫెయిల్ అయినట్లు నిర్ధారిస్తాయి. మ్యానువల్ విధానంలో చిన్న చిన్న తప్పిదాలకు బ్రేక్ ఇన్‌స్పెక్టర్లు వెసులుబాటు ఇచ్చేవారు. సెన్సర్ విధానం అమలులోకి వచ్చాక ఇందుకు ఆస్కారం లేకుండా పోయింది. దీంతో ద్విచక్ర వాహనం డ్రైవింగ్ టెస్టు పాస్ అయ్యే వారి శాతం 48 నుంచి 50 శాతం ఉండగా, కారు డ్రైవింగ్ టెస్టులో 80 శాతం ఉంది. దీంతో సెన్సర్ విధానం అమలులో ఉన్న అనంతపురం


డ్రైవింగ్ టెస్ట్ మార్గంలో ఏర్పాటు చేసిన సెన్సర్ కెమెరాలు


ద్విచక్రవాహనదారుడికి సెన్సర్ విధానంలో డ్రైవింగ్ టెస్ట్

నగరంలో కాకుండా యూనిట్ కార్యాలైన కళ్యాణదుర్గం, గుంతకల్లు, రాయదుర్గం, తాడిపత్రి ప్రాంతాల్లో మ్యానువల్ డ్రైవింగ్ టెస్టు కోసం వెళ్తున్నారు. ఇందుకోసం ఆయా ప్రాంతాల్లో నివాసముంటున్నట్లు చిరునామాలు మార్పించుకుంటున్నారు. దీంతో జిల్లా కేంద్రంలో డ్రైవింగ్ టెస్టు దరఖాస్తులు 30శాతం మేర తగ్గిపోగా యూనిట్ కార్యాలయాల్లో పెరిగాయి.

అపోహలు వీడాలి: వీర్రాజు, డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్



సెన్సర్ విధానంలో డ్రైవింగ్ లైసెన్స్ టెస్ట్‌పై ప్రజల్లో ఉన్న అపోహలు వీడాలి. సెన్సార్ విధానం ద్వారా వాహనదారులకు ఎలాంటి తప్పిదాలకు ఆస్కారముండదన్నది గమనించాలి. వాహనం నడపడం బాగా వచ్చి, రోడ్డు నియమాలు తెలిస్తే లైసెన్సు పొందడం సులభమే. టెస్టుకు వచ్చే ప్రతి ఒక్కరికీ ముందుగా సెన్సర్ విధానంపై ప్రత్యేకంగా అవగాహన కల్పించి, ఆ తర్వాతనే టెస్టుకు పంపుతున్నాం.

కలగానే.. కాలేజీ..

కూడేరులో జూనియర్ కళాశాల లేక విద్యార్థుల అవస్థలు

- నిత్యం జిల్లా కేంద్రానికి పరుగులు
- బస్సులు దొరక్క తిప్పలు
- ఆర్థిక భారంతో చదువు మానేస్తున్న పలువురు


కూడేరు ఉన్నత పాఠశాల

కూడేరు, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): మండలానికి జూనియర్ కళాశాల కలగానే మిగిలిపోతోంది. దీంతో మండలం నుంచి వందలాది మంది విద్యార్థులు రోజూ జిల్లా కేంద్రానికి రాకపోకలు సాగించాల్సి వస్తోంది. ఉదయాన్నే తినీతినక పల్లెల్లో బయల్దేరి కూడేరుకు చేరుకోవాల్సి వస్తోంది. అక్కడ బస్సుల కోసం వేచిచూడాల్సిందే. బస్సు ఫుల్లుగా ఉన్నా.. ఇరుక్కుని రావాల్సిందే. రోజూ ఇవే తిప్పలు. కళాశాలకు సమయానికి వెళ్లడం గగనమే. ఇలా.. సరిగా తినక, ఇబ్బందులు పడుతూ కాలేజీకి వెళ్లిరావాల్సి వస్తోంది. రోజూ ఆటో, బస్సు చార్జీలు భరించాల్సి. ఆర్థిక భారం భరించలేక పలువురు విద్యార్థులు చదువు మధ్యలోనే మానేస్తున్నారు. బంగారు భవిష్యత్తు కోల్పోతున్నారు.

అప్పట్లో ఏర్పాటైనా..

మండలంలో కూడేరు, మరుట్ల, కమ్మూరు, జల్లిపల్లి, కొర్రకోడు, కరుట్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో పదో తరగతి వరకు విద్యార్థులు చదువులు సాగిస్తున్నారు. ఆ తర్వాత ఇంటర్మీడియట్ చదివేందుకు అనంతపురం వెళ్లాల్సి వస్తోంది. మండలానికి 1995లోనే జూనియర్ కాలేజీ మంజూరైంది. ఆదరణ లేక మూసేశారు. మళ్లీ విద్యార్థులు అనంతపురానికి పరుగులు తీయక తప్పలేదు. చదువుకునే విద్యార్థుల సంఖ్య రోజురోజుకీ పెరిగిపోతుండటంతో మండల కేంద్రంలోనే జూనియర్ కాలేజీ ఏర్పాటు చేయాలన్న డిమాండ్ పెరుగుతోంది.


బస్సులో జిల్లా కేంద్రానికి వెళ్తున్న విద్యార్థులు

వైసీపీ హయాంలో ఆర్భాటం

గత వైసీపీ పాలనలో హైస్కూల్ ప్లస్ పేరుతో కూడేరు ఉన్నత పాఠశాలలోనే జూనియర్ కాలేజీ నిర్వహించేందుకు చర్యలు చేపట్టారు. ఆర్భాటం చేశారు. లెక్చరర్లను నియమించింది లేదు, గదులు తదితర సౌకర్యాలు కల్పించిందీలేదు. దీంతో హైస్కూల్ ప్లస్ అట్టర్ ఫ్లాప్ అయింది. విద్యార్థులు పట్టణ ప్రాంతాలకు పరుగులు తీయక తప్పలేదు. గత పాలకులు ఆర్భాటంగా కాలేజీ గురించి ప్రచారం చేసుకున్నా.. నిర్వహణలో పూర్తిగా విఫలమయ్యారు.

జిల్లా కేంద్రానికి వెళ్లడం కష్టంగా ఉంది



కూడేరు నుంచి అనంతపురం వెళ్లాలంటే కష్టంగా ఉంది. కాలేజీకి వెళ్లడానికి బస్సు పాసు నెలనెలా కట్టాల్సి ఉండటంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నాం. మండల కేంద్రంలోనే కాలేజీ ఉంటే ఇంటి వద్దనే భోజనం తినేసి వెళ్లవచ్చు. జిల్లా కేంద్రానికి వెళ్లాలంటే ఉదయమే పరుగులు తీయాల్సి వస్తోంది. ఆర్థిక ఇబ్బందులతో బస్సు పాసుకు కట్టడానికి అవస్థలు పడుతున్నాం.

- సంతోష్, ఇంటర్ విద్యార్థి, కూడేరు

తినీతినక పరుగులు



కూడేరు నుంచి అనంతపురంలోని కాలేజీల్లో చదువుకోవడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. సకాలంలో బస్సు దొరక్కపోతే కాలేజీకి ఆలస్యమవుతోంది. దీంతో చదువు కోవడం కష్టంగా మారింది. ఉదయమే తినీతినక బస్సు కోసం పరుగులు తీస్తున్నాం. మండల కేంద్రంలో కాలేజీ ఉంటే సమయానికి తినడంతోపాటు క్లాసులకు హాజరు అవుతాం. ప్రభుత్వం స్పందించి మండల కేంద్రంలో ఇంటర్ కాలేజీ ఏర్పాటు చేయాలి.

-సన్నీ, ఇంటర్ విద్యార్థిని, కూడేరు

ఆధునిక పనిముట్లు అందించండి

- బీసీ కార్పొరేషన్ల డైరెక్టర్లు

అనంతపురం విద్య, నవంబరు14(ఆంధ్రజ్యోతి): ఆదరణ పథకం ద్వారా ఆధునిక పనిముట్లు అందించాలని బీసీ కార్పొరేషన్ల డైరెక్టర్లు కోరారు. జిల్లా కార్యాలయంలో శుక్రవారం బీసీకార్పొరేషన్ ఈడీ రామసుబ్బారెడ్డిని ఉమ్మడి జిల్లాకు చెందిన వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు కలిశారు. ఈ సందర్భంగా తొలుత ఆదరణ-3.0 పథకం అమలు, వాటిద్వారా అందించే పనిముట్లు, యంత్రాల గురించి చర్చించారు. ఈడీ స్పందిస్తూ ఈపథకం ద్వారా యంత్రాలు ఇవ్వరని, కేవలం ఆయా కులవృత్తులకు అవసరమైన పనిముట్లు మాత్రమే అందిస్తారని తెలిపారు. లబ్ధిదారుడు 10శాతం సొమ్ము చెల్లిస్తే మిగిలిన 90శాతం నిధులు ప్రభుత్వమే భరిస్తుందన్నారు. కార్పొరేషన్ డైరెక్టర్లు మాట్లాడుతూ మారుతున్న టెక్నాలజీని దృష్టిలో పెట్టుకొని వృత్తిదారులకు అధునాతన పనిముట్లు ఇవ్వాలని కోరారు. ఆమేరకు తగిన చర్యలు తీసుకుంటామని ఈడీ రామసుబ్బారెడ్డి హామీ ఇచ్చారు.


బీసీ కార్పొరేషన్ ఈడీతో బీసీ కార్పొరేషన్ల డైరెక్టర్లు

సమావేశంలో రజక కార్పొరేషన్ డైరెక్టరు పరమేష్, పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టరు పోతుల నరసింహులు, నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టరు కొండన్న, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టరు లక్ష్మీనరసింహమూర్తి, కుమ్మరి కార్పొరేషన్ డైరెక్టరు వెంకటసుబ్బయ్య, బెస్త కార్పొరేషన్ డైరెక్టరు పవన్ కుమార్, దూదేకుల కార్పొరేషన్ డైరెక్టరు ఇమామ్‌హుస్సేన్, వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్లు శ్రీదేవి, శ్రీనివాసులు, కురుబ కార్పొరేషన్ డైరెక్టరు శ్రీనివాసులు పాల్గొన్నారు.

ప్రజల భాగస్వామ్యంతో ముందడుగు

- మేరీ వటమట్టం, బబ్లూ గంగూలీ
- ఘనంగా టింబక్టు కలెక్టివ్ 35వ వార్షికోత్సవాలు

చెన్నేకొత్తపల్లి, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): ప్రజల భాగస్వామ్యంతోనే టింబక్టు కలెక్టివ్ సుదీర్ఘ ప్రయాణం సాగిస్తున్నట్లు ఆ సంస్థ వ్యవస్థాపకులు మేరీ వటమట్టం, బబ్లూగంగూలీ పేర్కొన్నారు. మండలకేంద్రంలోని కృష్ణమందిరం సమీపంలో టింబక్టు కలెక్టివ్ 35వ వార్షిక వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రామగిరి, రొద్దం, చెన్నేకొత్తపల్లి, పెనుకొండ మండలాల నుంచి పెద్ద ఎత్తున సహకార సంఘాల సభ్యులు ప్రతినిధులు, టింబక్టు సిబ్బంది హాజరయ్యారు. అక్కడ ఏర్పాటుచేసిన వివిధ రకాల స్టాల్స్‌లను మేరీ, బబ్లూ గంగూలీతోపాటు ఏఎఫ్ ఎకాలజీ సెంటర్ నుంచి వచ్చిన మల్లారెడ్డి ప్రారంభించారు. ప్రధానంగా సేంద్రియ ఎరువులు, పరికరాల ప్రదర్శన, పశువుల స్టాల్స్ సంప్రదాయ విత్తనాలు, సంప్రదాయ సంగీత వాయిద్యాలు తదితర సాంస్కృతిక స్టాల్స్ ఏర్పాటుచేశారు. అనంతరం మేరీ, బబ్లూ మాట్లాడుతూ 1990నవంబరు 14న సంస్థ ప్రారంభమై ఉమ్మడి జిల్లాలో 45 వేల కుటుంబాలతో కలిసి పని చేస్తోందన్నారు. భూమి లేని కూలీలు, పిల్లలు, యువత, దివ్యాంగులు, రైతులు, అల్పసంఖ్యాక వర్గాల అభ్యున్నతి కోసం సంస్థ కృషి చేస్తోందన్నారు. భూమి లేని కూలీల జీవనోపాధికి కల్పవల్లి వంటి సహకార సంఘాలను టింబక్టు ప్రోత్సహిస్తోందన్నారు. మల్లారెడ్డి మాట్లాడుతూ సమాజంలో పెరుగుతున్న రుగ్మతలను గమనించి దీర్ఘకాలంగా ఉన్న వాటిని రూపుమాపాలని సూచించారు. అనంతరం టింబక్టు కలెక్టివ్ సహకారసంఘసభ్యులు నిర్వహించిన జానపదం నృత్యం, చెక్కభజన, కోలాటం తదితర సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో విస్తార్ ట్రస్టుకు చెందిన మెర్సి కప్పెన్, ఎంసీ నుంచి ప్రదీప్, ప్రతినిధులు శాంతరావు, త్రిలోచనశాస్త్రీ, శ్రీకాంత్, ఉదయ్ కుమార్, మన్నీలమ్మ, భరత్‌నాయక్, టింబక్టు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సుకన్య కాకమూరి పాల్గొన్నారు.


స్టాల్స్‌ను ప్రారంభిస్తున్న బబ్లూ గంగూలీ

అదిరేట్టు..!

కక్కలపల్లి మార్కెట్‌లో పెరిగిన టమోటా ధర



అనంతపురం రూరల్, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): టమోటా ధరలు ఒక్కసారిగా పెరిగాయి. కొన్ని రోజులుగా నిలకడగా ఉన్న ధరలు అమాంతం పెరిగాయి. మండలంలోని కక్కలపల్లి టమోటా మార్కెట్ కిలో గరిష్ఠంగా రూ.35నుంచి రూ.40 మధ్య అమ్ముడుపోతున్నాయి. మార్కెట్ నుంచి ఎగుమతి అయ్యే ప్రాంతాల్లో కాయలు లేకపోవడం, జిల్లాలో కూడా ఆశించిన స్థాయిలో రాకపోవడం ధరల పెరుగుదలకు కారణమని సంబంధిత వర్గాలు పేర్కొంటున్నాయి. ఉత్తరప్రదేశ్, ఢిల్లీ తదితర ప్రాంతాలకు పెద్దఎత్తున కక్కలపల్లి మార్కెట్ నుంచి టమోటాలు ఎగుమతి అవుతున్నాయి. వర్షాల కారణంగా దిగుబడులు తగ్గిపోయాయని మార్కెట్ వర్గాలు పేర్కొంటున్నాయి. జిల్లాలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. మార్కెట్‌కు కాయలు రావడం తగ్గిపోవడం ధరల పెరుగుదలకు కారణంగా తెలుస్తోంది. మార్కెట్‌కు గతంలో నాలుగైదు లక్షల వరకు సరుకు వచ్చేదనీ.. ప్రస్తుతం రెండులక్షల వరకు వస్తున్నట్లు తెలుస్తోంది. ఈక్రమంలోనే ధరలు పెరిగాయంటున్నారు. శుక్రవారం గరిష్ఠంగా కిలో రూ.37తో అమ్ముడుపోయాయి. కనిష్ఠ ధర రూ.20 పలకగా.. సరాసరి రూ.27తో అమ్ముడుపోయినట్లు రాప్తాడు మార్కెట్ కార్యదర్శి రూప్‌కుమార్ తెలిపారు. మార్కెట్‌కు మొత్తంగా 2,250 టన్నుల కాయలు వచ్చాయన్నారు.

రూట్‌మ్యాప్ రూపొందించండి

- సిబ్బందికి డీఈఓ ప్రసాద్‌బాబు ఆదేశం


సిబ్బందికి ఆదేశాలు ఇస్తున్న డీఈఓ ప్రసాద్‌బాబు

అనంతపురం విద్య,నవంబరు14 (ఆంధ్రజ్యోతి): సైన్స్‌సెంటర్‌తో పాటు ఇతర ప్రముఖ కేంద్రాలను విద్యార్థులు సందర్శించేలా రూట్‌మ్యాప్ రూపొందించాలని సిబ్బందికి డీఈఓ ప్రసాద్‌బాబు ఆదేశించారు. తన చాంబర్‌లో శుక్రవారం ఆయన ఏడీలు, సూపరింటెండెంట్లతో సమీక్ష నిర్వహించారు. డీఈఓ మాట్లాడుతూ సైన్స్‌సెంటర్ సందర్శనకు రోజూ విద్యార్థులు వచ్చేలా చూడాలని కలెక్టరు ఇప్పటికే ఆదేశించారన్నారు. బాలికలకు బస్సుల్లో ఉచితం కాబట్టి బాలురకు రవాణ చార్జీలను ఎస్ఎస్ఏ అందిస్తుందని, భోజనం ఇస్కాన్ ద్వారా సరఫరా చేస్తారన్నారు. విద్యార్థులు సైన్స్‌మ్యూజియం సందర్శనకు వచ్చినపుడు అక్కడికే కాకుండా నగరంలోని ఆర్కియాలజీసెంటర్, ఇతర టూరిజం ప్రాంతాలను సాయంత్రం వరకు చూపించాలని కలెక్టరు ఆదేశించారన్నారు. ఈమేరకు టూరిజంశాఖతో కలిసి ప్రత్యేక రూట్‌మ్యాప్ తయారు చేయాలని ఏడీలు, సూపరింటెండెంట్లకు డీఈఓ సూచించారు. విద్యార్థులు ఏయే మండలం ఏయే స్కూల్ నుంచి ఏరోజు వస్తారో కూడా ముందస్తుగా ప్రణాళిక తయారు చేసుకోవాలన్నారు. అలాగే పెండింగ్‌లో ఉన్న గ్రీవెన్స్ ఫిర్యాదులను వేగంగా పరిష్కరించాలన్నారు. సమస్య పరిష్కారం అయిన వెంటనే ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని వీటిపై ఆయా సెక్షన్ల ఏడీలు, సూపరింటెండెంట్లు ప్రధాన బాధ్యత తీసుకోవాలన్నారు. సమావేశంలో ఏడీలు మునీర్, శ్రీనివాసులు, సూపరింటెండెంట్లు ఆదినారాయణ, లక్ష్మీనారాయణ, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

అంకితభావంతో పనిచేస్తేనే సత్ఫలితాలు

- ఏడీసీసీబీ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి


ఏడీసీసీ బ్యాంకులో ప్రతిజ్ఞ చేస్తున్న చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి, సీఈఓ, అధికారులు

అనంతపురం క్లాక్‌టవర్, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరూ అంకితభావం, నిబద్ధతతో పనిచేస్తేనే సత్ఫలితాలు వస్తాయని ఏడీసీసీ బ్యాంకు చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి తెలిపారు. 72వ జాతీయ సహకార వారోత్సవాలను శుక్రవారం స్థానిక ఎన్టీఆర్ సహకారభవన్‌లో ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ సహకార జెండా ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సహకార వ్యవస్థ పటిష్టంతోనే బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి సాధ్యమవుతుందని తెలిపారు. అనంతరం సహకార ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో బ్యాంకు సీఈఓ సురేఖరాణి, డీజీఎంలు రాంప్రసాద్, సుఖదేవబాబు, విజయచంద్రారెడ్డి, సహకార విద్యాధికారి మురళీమోహన్, బ్యాంకు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

రేపు జూడో ఎంపిక పోటీలు

అనంతపురం క్లాక్‌టవర్, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): జిల్లాస్థాయి జూడో క్రీడాకారుల ఎంపిక పోటీలు ఈనెల 16న ఆర్డీటీ స్టేడియంలోని జూడో అకాడమీలో నిర్వహించనున్నట్లు జిల్లా జూడో అసోసియేషన్ కార్యదర్శి గోవిందు తెలిపారు. అర్హత గల క్రీడాకారులు జనన ధ్రువీకరణ పత్రం, ఆధార్‌కార్డు, క్రీడాసామగ్రితో హాజరుకావాలన్నారు. ఎంపికైన క్రీడాకారులు ఈనెల 22 నుంచి కాకినాడలో నిర్వహించే రాష్ట్ర స్థాయి జూడో పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. వివరాలకు సెల్ నంబరు 9989195158ను సంప్రదించాలని కోరారు.

డీసీఈబీ కార్యదర్శిగా గోపాల్



కొత్తచెరువు, నవంబరు14(ఆంధ్రజ్యోతి): జిల్లా సాధారణ పరీక్షల విభాగ (డీసీఈబీ) కార్యదర్శిగా కొత్తచెరువు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోపాల్‌ను నియమించినట్లు డీఈఓ కిష్టప్ప శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం డీసీఈబీ కార్యదర్శిగా పనిచేస్తున్న భాస్కర్‌రెడ్డి పదవీకాలం ముగియడంతో ఆయన స్థానంలో గోపాల్‌ను నియమించారన్నారు.

న్యూస్ బాక్స్

కన్నులపండువగా సీతారాముల విగ్రహ ప్రతిష్ఠ


ప్రతిష్ఠించిన సీతారామలక్ష్మణ విగ్రహాలు

తాడిమర్రి, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): మండలపరిధిలోని భీమరాయునిపేటలో శుక్రవారం సీతారామ లక్ష్మణ విగ్రహ ప్రతిష్ఠను ఘనంగా నిర్వహించారు. పిన్నదరి మాజీ సర్పంచ్ విశ్వనాథ్, నాగలక్ష్మి దంపతులు విగ్రహాలకు అయ్యేఖర్చు భరించారు. అలాగే గ్రామానికి చెందిన డీఎస్పీ నారాయణస్వామి, ప్రజలు ధ్వజస్తంభం, ఆలయ నిర్మాణానికి అయ్యే ఖర్చులు భరించారు. ఉదయం గణపతిపూజతో కార్యక్రమాలు ప్రారంభించారు. విగ్రహాలకు ప్రాణప్రతిష్ఠ అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం


ధర్మవరంలో ర్యాలీ చేస్తున్న విద్యార్థులు, పాఠకులు

(ఆంధ్రజ్యోతి, న్యూస్ నెట్‌వర్క్)
గ్రంథాలయాలు విజ్ఞాన బాండాగారాలు అని ధర్మవరం గ్రంథాలయ కమిటీ చైర్మన్ చింతపులుసు పెద్దన్న, ఎంఈఓ-1,2లు రాజేశ్వరి, గోపాల్‌నాయక్ పేర్కొన్నారు. 58వ గ్రంథాలయ వారోత్సవాలను స్థానిక గ్రంథాలయంలో శుక్రవారం గ్రంథాలయ అధికారి అంజలి సౌభాగ్యవతి ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించారు. నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంతకు మునుపు ర్యాలీ నిర్వహించారు. అలాగే నల్లమాడలో గ్రంథాలయ అధికారి శకుంతల, గాండ్లపెంటలో గ్రంథాలయ అధికారి శాంతమ్మ, నంబులపూలకుంటలో గ్రంథాలయ అధికారి ఫరియాబాను ఆధ్వర్యంలో గ్రంథాలయ వారోత్సవాలను ప్రారంభించారు. నెహ్రూచిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. గ్రంథాలయ అధికారిని ఫరియాబాను, విద్యార్థులు పాల్గొన్నారు. అలాగూ తూర్పునడింపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళి అర్పించారు. ఈ నెల 20 వరకు గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తామని వారు తెలిపారు.

ఎంపీడీఓ బాధ్యతల స్వీకరణ


బాధ్యతలు స్వీకరిస్తున్న ఎంపీడీఓ అశోక్‌కుమార్‌రెడ్డి

నల్లచెరువు, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): స్థానిక ఎంపీడీఓగా ఎన్ అశోక్‌కుమార్‌రెడ్డి శుక్రవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. బుక్కపట్నం డిప్యూటీ ఎంపీడీఓగా పనిచేస్తున్న అశోక్ కుమార్‌రెడ్డి పదోన్నతిపై మండలానికి ఎంపీడీఓగా నియమితులయ్యారు. ఆయనను కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, ఎంఈఓలు పూలమాలలు, దుశ్శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు.

అయ్యప్ప మాలధారులకు భిక్ష

ధర్మవరంరూరల్, నవంబరు14(ఆంధ్రజ్యోతి): హైదారాబాద్ నుంచి శబరిమలైకు కాలినడకన వెళుతున్న అయ్యప్పమాలధారులకు టీడీపీ నాయకులు అన్నదానం చేశారు. శుక్రవారం దాదులూరు వద్ద జాతీయరహదారిలో అన్నదానం చేశారు. టీడీపీ నాయకులు గుత్తాసూర్యనారాయణ, రామ్మోహన్‌చౌదరి, పరిసే సుధాకర్, మాధవరెడ్డి, జయప్రకాష్‌రెడ్డి, ఎర్రిస్వామి తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప దేవాలయంలో భిక్ష ప్రారంభం

ముదిగుబ్బ, నవంబరు, 14(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని దొరిగల్లు రోడ్డులో వెలసిన పంచగిరీశ అయ్యప్పస్వామి దేవాలయం కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే అన్నదాన కార్యక్రమం శుక్రవారం నుంచి ప్రారంభమైనట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. దాతల సహాయ సహకారంతో 19 సంవత్సరాల నుంచి వివిధ దేవతల మాలధారులకు అన్నదానం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి


ఆదినారాయణరెడ్డి మృతదేహం

నల్లమాడ, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): అనారోగ్యం బాధ భరించలేక బుధవారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన మండలపరిధిలోని బొగ్గింటివారిపల్లికి చెందిన ఆదినారాయణ రెడ్డి (46) కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతిచెందినట్లు హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసులు తెలిపారు. బొగ్గింటివారిపల్లికి చెందిన ఆది నారాయణ రెడ్డికి కాలు సెప్టిక్ అయి కొన్నేళ్లుగా బాధపడుతున్నాడు. ఇటీవల ఆ కాలు వాపు వచ్చి ఇబ్బంది పడేవాడు. ఆ బాధను భరించలేక జీవితంపై విరక్తి చెందిన అతడు బుధవారం ఇంట్లో ఎవరు లేని సమయంలో పురుగులమందు తాగాడు. అస్వస్థతకు గురైన అతడిని భార్య లక్ష్మీదేవి గుర్తించి కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం అనంత పురం తరలించారు. అక్కడి వైద్యుల సూచనల మేరకు కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అక్కడ చికిత్సలు పొందుతూ గురువారం రాత్రి మృతిచెందినట్లు మృతుడి భార్య ఫిర్యాదు చేసినట్లు హెడ్‌కానిస్టేబుల్ తెలిపారు. ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతుడికి కుమారుడు, కుమార్తె ఉన్నారు.

పేకాట ఆడుతున్న పదిమంది అరెస్ట్

బత్తలపల్లి, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): మండలపరిధిలోని గంటాపురం సమీపంలో గురువారం రాత్రి పేకాట ఆడుతున్న పదిమందిని అరెస్టు చేసినట్లు సీఐ రెడ్డెప్ప తెలిపారు. గంటాపురం గ్రామ సమీప పొలాల్లో గురువారం అర్ధరాత్రి పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందడంతో డీఎస్పీ హేమంత్ కుమార్ ఆదేశాల మేరకు సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించినట్లు తెలిపారు. పేకాట ఆడుతున్న పదిమందిని అరెస్టు చేసి, వారి వద్ద నుంచి రూ. 98,456 నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఎస్ఐ నాగప్రసన్న, సిబ్బంది సుదర్శన్‌నాయుడు, నారాయణస్వామి, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో ఆర్టీసీ ఉద్యోగి మృతి


డీఆర్ కుమార్ (ఫైల్)

ధర్మవరం, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): ధర్మవరం డిపోలో ఎన్ఎంయూ గ్యారేజ్ సెక్రటరీగా విధులు నిర్వర్తిస్తున్న డీఆర్ కుమార్(52) శుక్రవారం ఉదయం గుండెపోటుతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న ఆర్టీసీ డీఎం సత్యనారాయణ, ఎంప్లాయీస్, ఎన్ఎంయూ నాయకులు, కండక్టర్లు, డ్రైవర్లు కుమార్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించారు. మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామరెడ్డి కుమార్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబసభ్యులను పరామర్శించారు.



విద్యుత్‌దీపాలతో కలెక్టరేట్


ఈశ్వరమ్మ పాఠశాల

అడుగడుగునా స్వాగత సుమాంజలి

పుట్టపర్తి రూరల్, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రం పుట్టపర్తి విద్యుత్‌దీపాల వెలుగుల్లో వెలిగిపోతోంది. భగవాన్ సత్యసాయిబాబా శతజయంతి ఉత్సవాల నేపథ్యంలో పర్తికి దేశ విదేశాల నుంచి వచ్చే సాయి భక్తులకు అడుగడుగునా అపూర్వ స్వాగతం లభిస్తోంది. రంగు రంగుల విద్యుత్ దీపాలతో స్వాగత ద్వారాలు అపూర్వస్వాగతం పలుకుతున్నాయి. ఆధ్యాత్మిక కేంద్రం దగదగ లాడుతూ కనువిందు చేస్తోంది.



పుట్టపర్తి విద్యాగిరి


విద్యుత్‌దీపాల వెలుగుల్లో స్వాగత ద్వారం


మిరిపురి సంగీత కళాశాల

ప్రజాసమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్

●ఎమ్మెల్యే కందికుంట


ప్రజల సమస్యలు వింటున్న ఎమ్మెల్యే కందికుంట

కదిరి, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పేర్కొన్నారు. పట్టణంలోని నిజాంవలీ కాలనీలో ఉన్న వార్డు సచివాలయంలో శుక్రవారం 11, 13, 14, 15, 16, 17 వార్డుల ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు ప్రజాదర్బార్ నిర్వహించారు. ఆ వార్డులకు సంబంధించిన ఫిర్యాదులను ఎమ్మెల్యే ప్రజల నుంచి స్వీకరించారు. మొత్తం 768 ఫిర్యాదులురాగా, ఇందులో ఇంటిస్థలం కోసం 574, పింఛన్‌కోసం 170, రేషన్‌కార్డుల కోసం 20, ఇతర సమస్యలపై నాలుగు ఫిర్యాదులు వచ్చాయి. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రతి శుక్రవారం నియోజకవర్గంలో ఏక్కడో ఒకచోట ప్రజాదర్బార్ నిర్వహిస్తామని తెలిపారు. అందులో వచ్చిన ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కిరణ్‌కుమార్, తహసీల్దార్ మురళీకృష్ణ, ఎంఇఓ ఓబులరెడ్డి, స్వచ్ఛాంధ్ర డైరెక్టర్ పర్వీన్‌బాను, చైర్‌పర్సన్ దిల్షాదున్నీషా, వైస్ చైర్మన్ రాజశేఖరాచారి, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పవన్‌కుమార్, నాయకులు బాహుద్దీన్, సిరి బాబాయ్య, కౌన్సిలర్లు అల్పా ముస్తఫా, రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

● ధర్మవరం: నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా సీఎం చంద్రబాబునాయుడు, మంత్రిసత్యకుమార్‌యాదవ్ ఆదేశాల మేరకు శుక్రవారం నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో భారీగా వినతలు అందినట్లు బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీశ్‌బాబు తెలిపారు. ప్రజాదర్బార్‌కు పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై తమ సమస్యలపై వినతిపత్రాలను సమర్పించారు. అనంతరం హరీశ్‌బాబు మాట్లాడుతూ....ప్రజలు అందించిన అన్ని వినతులను ఆన్‌లైన్ పీజీఆర్ ఎస్‌లో నమోదు చేసి అప్‌లోడ్ చేశామన్నారు.

రోగుల పట్ల నిర్లక్ష్యం

● వైద్య సిబ్బందిపై చర్యలు తీసుకోవాలి: సీపీఐ నాయకులు

కదిరి అర్బన్, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): స్థానిక ఆస్పత్రిలో విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వైద్య సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం సీపీఐ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి వద్ద ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగులపట్ల సిబ్బంది వ్యవహరించే తీరు సరిగాలేదన్నారు. సరైన సమయంలో వైద్య సేవలు అందించక పోవడంతో పాటు రోగుల పట్ల దురుసుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. రోగుల మాట వినే పరిస్థితి లేదన్నారు. ఆసుపత్రికి వచ్చే వారంతా పేద కుటుంబాలకు చెందిన వారు కావడంతో మిన్నకుండిపోతున్నారని అన్నారు. వైద్య సిబ్బంది చీదరింపులతో రోగులు ప్రభుత్వ ఆసుపత్రికి రావాలంటే జంకుతున్నారని పేర్కొన్నారు. నిరుపేదలకు అందించే వైద్య సేవల్లో నిర్లక్ష్యం వహించే సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సీపీఐ నాయకులు పవన్, లియాకత్, మధునాయక్, రమణ, ఏఐఎస్ఎఫ్ నాయకులు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

బైక్ ఢీకొని వృద్ధురాలికి గాయాలు

ధర్మవరం, నవంబరు 14(ఆంధ్రజ్యోతి):పట్టణంలోని లక్ష్మీచెన్నకేశవపురంలో శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డుప్రమాదంలో ఓ వృద్ధురాలు తీవ్రంగా గాయపడినట్లు వన్‌టౌన్ పోలీసులు తెలిపారు. లక్ష్మీచెన్నకేశవపురానికి చెందిన లక్ష్మమ్మ ఆ కాలనీలో రోడ్డు దాటుతుండగా ధర్మవరం వైపు నుంచి మోటుమర్ల వైపు వెళ్తున్న బైకు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో వృద్ధురాలు తీవ్రంగా గాయపడటంతో కుటుంబసభ్యులు ధర్మవరం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యంకోసం అనంతపురం ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

ఘనంగా సహకార వారోత్సవాలు

కదిరి, నవంబరు14 (ఆంధ్రజ్యోతి): సైదాపురం ప్రాథమిక సహకార సంఘంలో శుక్రవారం అఖిలభారత సహకార వారోత్సవాలను నిర్వహించారు. సొసైటీ పర్సన్ ఇన్‌చార్జ్ పోలినేని సుజాతమ్మ జెండా ఆవిష్కరించారు. సబ్‌డివిజనల్ సహకార అధికారి బి జనార్దన్, సంఘం డైరెక్టర్లు తదదితరులు పాల్గొన్నారు. మరో కార్యక్రమంలో మల్ల య్యగారిపల్లి సొసైటీ చైర్మన్ రామచంద్రనాయుడు జెండా ఆవిష్కరించారు.

మొక్కజొన్న రైతులను ఆదుకోవాలి

● ఏపీ రైతు సంఘం నాయకుల వినతి

ధర్మవరం, నవంబరు14(ఆంధ్రజ్యోతి): మొక్కజొన్న రైతులను అన్ని విధాలుగా ఆదుకోవాలని ఏపీ రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మారుతి, ఏపీచేనేత కార్మికసంఘం జిల్లా నాయకుడు ఎస్‌హెచ్ బాషా ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. రైతుసంఘం ఆధ్వర్యంలో శుక్రవారం మొక్కజొన్న రైతుల సమస్యలపై తహసీల్దార్ సురేశ్‌బాబుకు వినతిపత్రం అందజేశారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు అయూబ్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

● కదిరి అర్బన్: మొక్కజొన్నకు కనీస మద్దతు ధర కల్పించాలని ఏపీ రైతు సంఘం నాయకులు కోరారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ విజయకుమార్‌కు వినతిపత్రం అందజేశారు. నాయకులు శంకర రెడ్డి, బడా సుధాకర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

● ముదిగుబ్బ/నంబులపూలకుంట/తనకల్లు: మొక్కజొన్న రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని సీపీఎం రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు జంగాలపల్లి పెద్దన్న ఆధ్వర్యంలో శుక్రవారం ముదిగుబ్బ తహసీల్దార్ కార్యాలయం ఎదుట మోకాళ్లపై కూర్చొని నిరసన తెలిపారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ నారాయణస్వామికి అందజేశారు. నంబులపూలకుంట సీపీఎం, రైతు సంఘం నాయకులు తహసీల్దార్ దేవేంద్రనాయక్‌కు స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందించారు. తనకల్లులో రైతు సంఘం, సీపీఎం, సీఐటీయూ ఆధ్వర్యంలో అంబేడ్కర్ సర్కిల్‌లో మొక్కజొన్నలను కుప్పగా పోసి, రాస్తారోకో చేశారు. వినతిపత్రాన్ని తహసీల్దార్ షాబుద్దీన్‌కు అందజేశారు.

ఈ-పంట నమోదు ముసాయిదా జాబితా ప్రదర్శన

ధర్మవరం రూరల్, నవంబరు 14(ఆంధ్రజ్యోతి):ఖరీఫ్ ఈ- పంట నమోదు ప్రక్రియ ముగియడంతో ముసాయిదా జాబితాను ఆయా గ్రామాల్లో రైతుసేవాకేంద్రాల వద్ద ప్రదర్శించారు. మండలవ్యాప్తంగా వేరుశనగ 10వేలఎకరాలు, కంది ఏడు వేల ఎకరాలు, ఉద్యాన పంటలు ఏడు వేల ఎకరాలు, వరి రెండు వేల ఎకరాలు, ఆముదం 600ఎకరాలు సాగుచేసినట్లు ఏఓ ముస్తఫా శుక్రవారం తెలిపారు. ఈనెల 17వతేదివరకు జాబితాను సామాజిక తనిఖీ కోసం ఉంచుతామన్నారు. జాబితాపైఅభ్యంతరాలు ఉంటే రైతులు రాతపూర్వకంగా అందజేస్తే పరిష్కారిస్తామని తెలిపారు.

ఘనంగా బాలల దినోత్సవం

(ఆంధ్రజ్యోతి, న్యూస్ నెట్‌వర్క్)
తొలిభారత ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పుర స్కరించుకుని శుక్రవారం అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. నెహ్రూ వేషధారణలో చిన్నారులు ఆకట్టుకున్నారు. ఆయా పాఠశాలలో చిన్నారులచేత కేక్‌కట్ చేయించారు. చిన్నారులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.


ధర్మవరం కాకతీయ విద్యానికేతన్‌లో బాలల దినోత్సవం



యశోద స్కూల్‌లో డ్యాన్స్ చేస్తున్న చిన్నారులు


ఉషోదయ స్కూల్‌లో...


అమడగూరు పాఠశాలలో మ్యూజికల్ చైర్ పోటీలు


గాండ్లపెంటలో విద్యార్థులకు గుర్తింపు కార్డులు ఇస్తున్న దృశ్యం

అఖండ కార్తీక దీపోత్సవం


అలంకరణలో లక్ష్మీనరసింహస్వామి

తాడిమర్రి, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఏకపాదంపల్లిలో శుక్రవారం సాయంత్రం నారసింహ నామం మార్మోగింది. కార్తీక దీపోత్సవం సందర్భంగా ఉదయం నుంచి గ్రామంలోని ఆలయంలో ప్రత్యేక పూజలు, అన్నదానం నిర్వహించారు. సాయంత్రం 6గంటలకు ఆకాశదీపం వెలిగించి కార్తీక దీపోత్సవాన్ని పురోహితుడు అశోక్ శర్మ ప్రారంభించారు. గ్రామం మొత్తం భక్తులతో నిండిపోయింది. గ్రామ పెద్దలు, ప్రజల సహకారంతో అన్నదానం ఏర్పాటు చేశారు. ఆలయం లో లక్ష్మీనరసింహస్వామి, స్వామివారి పాదం, ఆంజనేయస్వామి, ఈశ్వరుడిని ప్రత్యేక పూజలు చేశారు. జిల్లాలోని పలు గ్రామాల నుంచి వచ్చిన భజన బృందాలు కార్యక్రమాలలో పాల్గొన్నారు. తాడిమర్రి పోలీసులు పటిష్టభద్రత నిర్వహించారు.


కార్తీక దీపాలు వెలిగిస్తున్న భక్తులు

గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేసిన జడ్పీ సీఈఓ


సానేవారిపల్లిలో పర్యటిస్తున్న జడ్పీ సీఈఓ శివశంకర్

ముదిగుబ్బ, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని మలకవేముల గ్రామ సచివాలయాన్ని ఉమ్మడి అనంతపురం జడ్పీ సీఈఓ శివశంకర్ శుక్రవారం తనిఖీ చేశారు. సచివాలయంలోని రికార్డులను పరిశీలించారు. సమస్యల కోసం వచ్చే ప్రజలను గౌరవంగా పలకరించి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. అనంతరం సానేవారిపల్లిలో పర్యటించి, చెత్త సంపద కేంద్రాన్ని పరిశీలించారు. మలకవేముల వద్ద 42వ జాతీయ రహదారికి మరమ్మతులు చేయించాలని గ్రామస్థులు సీఈవోకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శకుంతల, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

ఆకర్షణకు లోను కావద్దు : న్యాయాధికారి


మాట్లాడుతున్న న్యాయాధికారి లోకనాథం

కదిరి లీగల్, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): విద్యార్థి విద్య పట్ల తప్ప ఇతర ఆకర్షణలకు లోను కాకూడదని జూనియర్ సివిల్ కోర్టు న్యాయాధికారి లోకనాథం పేర్కొన్నారు. పట్టణంలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ విజయలక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన బాలల దినోత్సవంలో న్యాయాధికారి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఇతర విద్యార్థులు ఇతర వ్యాపకాలకు అవకాశం ఇస్తే ఏకాగ్రత కోల్పోయి నష్టపోతారని కూడా స్పష్టం చేశారు. ముందుగా జవ హర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శిం చారు. న్యాయ వాది లోకేశ్వర్ రెడ్డి, ఉపాధ్యాయురాలు రేణుక తదితరులు పాల్గొన్నారు.

శివసాయి కంపెనీ యజమానులపై కేసు

కదిరి, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): కుటాగుళ్ళ గ్రామ శివారులో ఉన్న శివసాయి నిర్మాణ సంస్థ యజమానులు కేవీ సాయిప్రణీత్‌రెడ్డి, శివగోవిందరెడ్డి, సూపర్‌వైజర్ చంద్రశేఖర్‌పై కేసు నమోదు చేసినట్లు పట్టణ సీఐ నారాయణరెడ్డి తెలిపారు. మునిసిపాలిటిలోని కుటాగుళ్ళకు సమీపంలో ఉన్న శివసాయి నిర్మాణ సంస్థ కంపెనీకి చెందిన క్వారీ వద్ద అక్రమంగా పేలుడు పదార్థాలు నిల్వ ఉంచినట్లు శుక్రవారం సమాచారం రావడంతో పోలీసులు కంపెనీ వద్దకు వెళ్లారు. అక్కడ సుమారు ఒక కిలో జెల్ మందు సహాయంతో పేలుడు జరపడానికి ప్రయత్నిస్తున్న వారిని అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి పేలుడుకు ఉపయోగించే కంప్రెషర్ ట్రాక్టర్, 100 మీటర్ల కేబుల్, ఒక డ్రిల్లింగ్ మిషన్, పేల్చేందుకు ఉపయోగించే నెక్కర్ బాక్స్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. శివసాయి నిర్మాణ సంస్థ వాస్తవానికి శ్రీలక్ష్మీ ఎంటర్‌ప్రైజెస్ ద్వారా పేలుడు పదార్థాలు కొనుగోలు చేయాల్సి ఉందన్నారు. శివసాయి కంపెనీ నిబంధనలను అతిక్రమించడంతో ఆ కంపెనీ యజమానులపైన, సూపర్‌వైజర్‌పైన కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

బీజేపీ నాయకుల సంబరాలు


ధర్మవరంలో సంబరాలు చేసుకుంటున్న బీజేపీ నాయకులు

ధర్మవరం, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): బీహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో ఎన్డీఏ కూటమి ఘన విజయం సాధించడంతో బీజేపీ నాయకులు శుక్రవారం సాయంత్రం పట్టణంలో సంబరాలు జరుపుకున్నారు. పట్టణ కార్యాలయం నుంచి కళాజ్యోతి సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. అక్కడ బాణాసంచా కాల్చి, స్వీట్లను తినిపించుకున్నారు. అనంతరం బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీశ్‌బాబు మాట్లాడుతూ... ప్రధాని మోదీ నాయకత్వంపై ప్రజలు ఉంచిన అపార విశ్వాసమే ఈ భారీ విజయానికి కారణమన్నారు. బీజేపీ నాయకులు జింకాచంద్ర, ఓబుళేశు, డోలారాజారెడ్డి, సాకేచంద్ర, బాస్కర్, పుల్లయ్య, నాగభూషణ ఆచారీ,ప్రవీన్, నబీరసూల్, చంద్రమౌళి, కొంక నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

● ఓబుళదేవరచెరువు: బీహార్‌లో ఎన్‌డీఏ కూటమి గెలుపు సాధించడం పట్ల శుక్రవారం బీజేపీ మండల అధ్యక్షుడు ఇడగొట్టు వీరాంజినేయులు ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. స్థానిక అంబేడ్కర్ కూడలిలో కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచిపెట్టారు. ఆ పార్టీ మండల నాయకులు రంగారెడ్డి, అశ్వత్థప్ప, వెంకటరమణ, చలపతి, నరేష్, లక్ష్మీనారాయణ, లక్ష్మీపతిరెడ్డి, కిష్టప్ప, అంజినప్ప తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నెహ్రూ జయంతి


కేక్ కట్ చేస్తున్న నాయకులు

ధర్మవరం, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకుడు తంపర్తి పరమేశ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. కాంగ్రెస్ పార్టీ స్థానిక కార్యాలయంలో ఆయనతో పాటు ఏపీ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు కేశగాళ్ల వెంకటేశ్, కాంగ్రెస్ నాయకులు రాజు, గణేశ్, అనిల్, వెంకటేశ్, రామాంజినేయులు, యుగంధర్ కేక్‌కట్ చేసి వేడుకలను నిర్వహించారు. .దేశానికి ఆయన చేసిన సేవలను గుర్తు చేశారు.

న్యూస్ బాక్స్

వైభవంగా మహాలక్ష్మీదేవి ఉత్సవాలు


అమ్మవారికి జ్యోతులు మోసుకెళ్తున్న మహిళలు

అగళి, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో వెలసిన మహాలక్ష్మీదేవి అమ్మవారి ఉత్సవాలు హోటల్ గోవిందప్ప ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్తీక మాసం శుక్రవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి హారతులు మోసి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. అలాగే అమ్మవారి 16వ వార్షికోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు.

గుడిబండ(ఆంధ్రజ్యోతి): మండలంలోని పీఎన్ పాళెం, గుడిబండ తుమ్మల మారెమ్మ ఆలయాల్లో భక్తులు అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీక శుక్రవారం కావడంతో గ్రామస్థుల ఆధ్వర్యంలో మహిళలు హారతులు మోసి మొక్కుబడులు తీర్చుకున్నారు.

ఘనంగా అయ్యప్పస్వామి విగ్రహ ప్రతిష్ఠ


విగ్రహం ప్రతిష్ఠించిన దృశ్యం

లేపాక్షి, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): మండలంలోని కంచిసము ద్రం గ్రామంలో నూతనంగా నిర్మించిన అయ్యప్పస్వామి ఆలయం లో శుక్రవారం స్వామివారి విగ్రహప్రతిష్ఠను ఘనంగా నిర్వహించారు. స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. స్వామివారి ప్రాణప్రతిష్ఠ చేశారు. ముఖ్య అతిథులుగా అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, మున్సిపల్ చైర్మన్ రమేష్, టీడీపీ నాయకులు గ్రీన్‌పార్క్ నాగరాజు, ఏపీటూరిజం స్టేట్ డైరెక్టర్ జయప్ప, మాజీ ఎంపీపీ ఆనంద్‌కుమార్ పాల్గొన్నారు.


పూజల్లో పాల్గొన్న ఎంపీ అంబికా, టీడీపీ నాయకులు

ప్రత్యేక పూజలు: పాండురంగనగర్‌లో వెలిసిన అయ్యప్పస్వామి ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం మూలమంత్ర స్వాహకారంతో ప్రత్యేకపూజలు, అభిషేకాలు, అర్చనలు జరిగాయి. మున్సిపల్ చైర్మన్ రమేష్, బీజేపీ నాయకులు వరప్రసాద్, శంకర్, ఆలయ అధ్యక్షుడు బాలచంద్ర, రమేష్, గురుస్వాములు రాఘవేంద్ర, వెంకటేష్, తిరుమలేష్ పాల్గొన్నారు.

గంగమ్మ ఆలయం ప్రారంభం


శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎంపీ బీకే పార్థసారథి

గోరంట్ల, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): మండలంలోని కె. రాగిమేకలపల్లి గంగమ్మ నూతన ఆలయాన్ని ఎంపీ పార్థసారథి శుక్రవారం ప్రారంభించారు. రాష్ట్ర దేవదాయ శాఖ, ప్రజల భాగస్వామ్యంతో రూ.50లక్షల వ్యయంతో ఆలయాన్ని నిర్మించారు. రాష్ట్ర రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ హరిజవహర్‌లాల్‌నాయక్ నేతృత్వంలో విగ్రహ ప్రతిష్ఠను ఘనంగా నిర్వహించారు. ఎంపీ శిలాఫలకాన్ని ఆవిష్కరించి, నాయకులతో కలిసి పూజల్లో పాల్గొన్నారు. సికింద్రాబాద్ రైల్వే డీఆర్ఎం చరణ్‌నాయక్, కూటమి నాయకులు గంగాధర్‌రెడ్డి, కొత్తపల్లి నరసింహప్ప, అశ్వత్థరెడ్డి, నీలకంఠారెడ్డి, కురబ నాగరాజు, బోయ లక్ష్మీనారాయణ, వెంకటరంగారెడ్డి పాల్గొన్నారు.

పార్శ్వనాథుడికి ప్రత్యేక పూజలు


పూజల్లో పాల్గొన్న ఆలయ నూతన కమిటీ సభ్యులు

పెనుకొండ, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని పశ్వే పార్శ్వనాథ ఆలయంలో శుక్రవారం స్వామివారికి అర్చకులు అజిత ప్రసాద్ జైన్ ప్రత్యేక పూజలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం స్వామివారికి అభిషేకాలు చేశారు. ఇటీవల మృతిచెందిన ఆలయ కమిటీ అధ్యక్షుడు చంద్రకీర్తికి సంతాప సభ నిర్వహించి నివాళి అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సురేష్‌కుమార్, కార్యదర్శిగా పద్మప్రభ, కోశాధికారిగా రాజన్, కార్యవర్గ సభ్యులుగా వాసంతి చంద్రకీర్తి, సుధాకర్‌గుప్తా, జినేష్, పార్శ్వనాథ్, విజయ్‌కుమార్, చారుకీర్తి, జయప్రకాశ్, దర్శన్‌లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో శీతల్‌రాజ్, మహావీర్ పాల్గొన్నారు.

లక్ష్మీనిడిమామిడమ్మకు..



మడకశిర రూరల్, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): కార్తీక శుక్రవారం అమ్మవారి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. జమ్మానిపల్లి లక్ష్మీనిడిమామిడమ్మదేవి, కల్లుమర్రి ఈరకేతమ్మదేవి ఆలయాల్లో మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు.

ముత్యాలమ్మకు గాజుల హారం



హిందూపురం, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): కార్తీక మాసం శుక్రవారం పురస్కరించుకుని శ్రీకంఠపురం గ్రామదేవత ముత్యాలమ్మకు వివిధ రంగుల గాజులతో అలంకరించారు. అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ఆవరణలో కార్తీక దీపాలు వెలిగించారు.

విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

హిందూపురం, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని ఆ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం ఎన్‌జీఓ హోమ్‌లో విద్యార్థి సంఘాల నాయకులు సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ పట్టణంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలన్నారు. ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలలు, ఉర్దూ జూనియర్ కళాశాలలను ఏర్పాటు చేయాలన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలన్నారు. బాబావలి, చంద్రశేఖర్‌రెడ్డి, నరసింహమూర్తి, భరత్, చంద్ర, అఫ్రీన్, అనుదీప్, పవన్, నాగేంద్ర, యశ్వంత్ మహేష్ పాల్గొన్నారు.

టీడీపీలో కార్యకర్తలే సుప్రీం: ఎమ్మెల్యే ఎంఎస్ రాజు


మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎంఎస్ రాజు

మడకశిర టౌన్, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): తెలుగుదేశం పార్టీలో కార్యకర్తలే సుప్రీం అని ఎమ్మెల్యే ఎంఎస్ రాజు అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గంలోని అన్ని మండలాల కన్వీనర్లు, క్లస్టర్, యూనిట్, బూత్ కన్వీనర్లు, గ్రామ వార్డు కమిటీ సభ్యులు పదవీ బాధ్యతల ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నిర్వహించారు. టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండుమల తిప్పేస్వామి, జిల్లా అధ్యక్షుడు అంజినప్ప తదితరుల ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాల కన్నా మడకశిర నియోజకవర్గం ముందు వరుసలో ఉందని, మీ అందరి సహకారం వల్ల పరిశ్రమలు, కల్యాణి డిఫెన్స్ పరిశ్రమ, వక్కమార్కెట్, సోలార్ హబ్, ఆర్డీఓ కార్యాలయం రాబోతోందన్నారు. అన్ని రంగాల్లో మడకశిర అభివృద్ధి పథంలో దూసుకుపోతోందన్నారు. ఇక్కడ వ్యవసాయమంత్రిగా, రెవెన్యూ మంత్రిగా ఉన్నా వక్కమార్కెట్‌కానీ, ఆర్డీఓ కార్యాలయం కానీ తేలేకపోయారని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారం వల్ల నియోజకవర్గం అన్నిరకాలుగా అభివృద్ధి పథంలో పయనిస్తోందన్నారు. వైసీపీ నాయకులు కేవలం తమ ఉనికిని కాపాడుకొనేందుకు నిరాధార ఆరోపణలు చేస్తున్నారని, క్షేత్రస్థాయిలో తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. టీడీపీ కార్యకర్తల పార్టీ అని, దేశంలో ఏపార్టీకి లేని విధంగా కార్యకర్తల బలం ఉందన్నారు. రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి, కన్వీనర్లు, సింగిల్ విడో అధ్యక్షులు, మాజీ అధ్యక్షులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలు.. విజ్ఞాన భాండాగారాలు


మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ జయప్ప

పెనుకొండ, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ జయప్ప సూచించారు. శుక్రవారం స్థానిక పరిటాల శ్రీరాములు డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ అధ్యక్షతన గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ 14నుంచి 20వ తేదీ వరకు కళాశాలలో ప్రతిరోజూ ఒక్కో కార్యక్రమంనిర్వహిస్తామన్నారు. అధ్యాపకులు డాక్టర్ హరీష్‌బాబు, ప్రతాప్, సంజీవరెడ్డి, నారాయణ, లైబ్రేరియన్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

సోమందేపల్లి(ఆంధ్రజ్యోతి): స్థానిక గ్రంథాలయంలో శుక్రవారం గ్రంథాలయ వారోత్సవాలను ప్రారంభించారు. తొలిరోజు మాజీ ప్రధాని నెహ్రూ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళి అర్పించారు. అనంతరం గ్రంథాలయ అధికారి మహబూబ్‌బాషా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ గ్రంథాలయాలకు వచ్చి జ్ఞాన సముపార్జన చేయాలన్నారు. ప్రధానోపాధ్యాయులు లక్ష్మీబాయి, మస్తాన్, ఉపాధ్యాయుడు నర్సింహులు పాల్గొన్నారు.

మారనున్న పురం రూపురేఖలు: మున్సిపల్ చైర్మన్

హిందూపురం, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): పట్టణంలో రోడ్లు, డ్రైనేజీలతో పట్టణ రూపురేఖలు మారనున్నాయని మున్సిపల్ చైర్మన్ రమేష్ అన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో ఆర్పీలు, మహిళా సంఘాల సభ్యులతో సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ ఆదివారం రూ.92.5కోట్లతో 38 వార్డుల్లో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ శంకుస్థాపన చేయనున్నారన్నారు. ఇంత పెద్దఎత్తున పురానికి నిధులు ఇచ్చిన దాఖలాలు చరిత్రలోలేవన్నారు. కార్యక్రమానికి పెద్దఎత్తున జనం తరలివచ్చి జయప్రదం చేయాలన్నారు. పట్టణాధ్యక్షుడు వెంకటేష్, మెప్మా అధికారి గంగులయ్య, అమర్నాథ్, నెట్టప్ప, ప్రియ గంగాధర్, అంజి పాల్గొన్నారు.

ఎంపీడీఓ బాధ్యతల స్వీకరణ

అగళి, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): అగళి ఎంపీడీఓగా గంగాధర్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. గుడిబండ ఏఓగా పనిచేస్తున్న గంగాధర్ ఉద్యోగోన్నతిపై అగళి ఎంపీడీఓగా నియమితులయ్యారు. ఇన్‌చార్జి ఎంపీడీఓ రాజేంద్రప్రసాద్ నుంచి ఆయన బాధ్యతలను తీసుకున్నారు.

పురం ఎంపీడీఓగా దామోదరమ్మ

హిందూపురం, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): హిందూపురం ఎంపీడీఓగా దామోదరమ్మ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న ఎంపీడీఓ బదిలీ కావడంతో ఆ స్థానంలో గార్లదిన్నెలో డిప్యూటీ ఎంపీడీఓగా పనిచేస్తున్న దామోదరమ్మ ఉద్యోగోన్నతిపై హిందూపురానికి బదిలీ అయ్యారు. ఎంపీడీఓకు సిబ్బంది అభినందించారు.

మారని ప్రైవేట్ ఫైనాన్స్‌ల తీరు

సోమందేపల్లి, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): ఆర్బీఐ మార్గదర్శకాలు స్పష్టంగా ఉన్నా కొన్ని ప్రైవేట్ ఫైనాన్స్‌ల తీరు మారడంలేదు. శుక్రవారం వాల్మీకి సర్కిల్‌లో ఉన్న హోటల్ నిర్వాహకులు చెన్నమ్మ, వెంకటేశులు దంపతులపై ప్రైవేట్‌ఫైనాన్స్ జులుం ప్రదర్శించింది. తమ వద్ద రూ.లక్ష ఒకసారి రూ.1.50లక్షలు మరోసారి తీసుకున్నట్లు బాధితులు తెలిపారు. అనారోగ్యం, ఆర్థిక పరిస్థితులు సహకరించకపోవడంతో మూడు నెలలుగా కంతులు చెల్లించలేదన్నారు. దీంతో రికవరీ ఏజెంట్లు తమపట్ల దురుసుగా ప్రవర్తించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ ప్రైవేట్ ఫైనాన్స్ వ్యక్తులైనా బాధితుల అనుమతి తీసుకుని రావాల్సి ఉంటుంది. వారితో సభ్యతగా మాట్లాడాల్సి ఉంటుందని కానీ పరువుతీసేలా మాట్లాడరాదని నిబంధనలు ఉన్నా అమర్యాదగా ప్రవర్తించినట్లు కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు హనుమయ్య తెలిపారు. సదరు వ్యక్తులు మహిళపట్ల దురుసుగా ప్రవర్తించడంతో స్థానికులు స్పందించారు. రికవరీ ఏజెంట్లను చుట్టుముట్టి పద్ధతి మార్చుకోవాలని హెచ్చరించారు. లేనిపక్షంలో తగినబుద్ధి చెబుతామని హెచ్చరించారు. తీవ్రస్థాయి వాగ్వాదం చోటుచేసుకోగా బాధితులు కార్యాలయానికివచ్చి మాట్లాడుతామని చెప్పడంతో ఏజెంట్లు వెనుతిరిగారు.

సిమెంటు లారీ, ఆర్టీసీ బస్సు ఢీ

● తొమ్మిది మందికి స్వల్పగాయాలు

పెనుకొండ రూరల్, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): ముందు వెళుతున్న సిమెంటు లారీని ఆర్టీసీ బస్సు ఢీకొన్న ప్రమాదంలో తొమ్మిది మందికి గాయాలైన సంఘటన శుక్రవారం కియ పరిశ్రమ సమీపంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన మేరకు అమ్మవారిపల్లి సమీపంలో సిమెంటు లారీ వెళ్తూ స్పీడ్‌బ్రేకర్ వద్ద స్లో చేయడంతో వెనుక నుంచి వస్తున్న అనంతపురం-హిందూపురం ఆర్టీసీ బస్సు ఢీకొంది. బస్సులో ప్రయాణిస్తున్న తొమ్మిది మందికి స్వల్పగాయాలుకాగా బస్సు పాక్షికంగా దెబ్బతింది. అనంతపురం నుంచి హిందూపురానికి 54మంది ప్రయాణికులతో బయలుదేరిన ఆ ర్టీసీ బస్సు ప్రమాదానికి గురికావడంతో ప్రయాణికులు భయాందోళనకు గురయ్యారు. కేసు నమోదుచేసి దర్యాప్తుచేస్తున్నట్లు కియ పోలీసులు తెలిపారు.

ఐఐటీ విద్యార్థికి సీఎం ప్రశంసలు

పావగడ, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): గౌరీబిదనూరు తాలూకా కడబూరు గ్రామానికి చెందిన ఐఐటీ విద్యార్థి సంకేత్‌రాజ్‌కు సీఎం సిద్దరామయ్య నుంచి శుక్రవారం ప్రశంసాపత్రాలు అందజేశారు. నిరుపేద దళిత కుటుంబంలో జన్మించిన సంకేత్‌రాజ్ పీయూసీలో ప్రభుత్వ కళాశాలలో రాణించి పశ్చిమబెంగాల్‌లోని బర్గాపూర్ ప్రభుత్వ ఐఐటీ కళాశాలలో ఉచిత సీటు దక్కించుకున్న ఏకైక విద్యార్థిగా గుర్తింపు పొందడం గర్వకారణమని ప్రొఫెసర్ తిమ్మయ్య, విశ్రాంత ప్రిన్సిపాల్ బసవలింగప్ప అభినందించారు.

అభివృద్ధి కార్యక్రమాలకు భూమిపూజ


భూమిపూజలో పాల్గొన్న ఎంపీ బీకే పార్థసారథి, నాయకులు

రొద్దం, నవంబరు14(ఆంధ్రజ్యోతి): చిన్నమంతూరు, రొద్దం గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎంపీ బీకే పార్థసారథి భూమిపూజ చేశారు. శుక్రవారం చిలమత్తూరు గ్రామంలో ఆంజనేయస్వామి దేవాలయానికి రూ.10లక్షల ఎంపీ నిధులతో కమ్యూనిటీ భవన నిర్మాణానికి భూమిపూజ చేపట్టారు. రొద్దంలో రూ.6.50లక్షలతో మసీదుకు శుద్ధనీటి కేంద్రానికి భూమిపూజ చేశారు. ప్రభుత్వం సంక్షేమ పథకాలు ఒకవైపు, అభివృద్ధి మరోవైపు చేపడుతోందన్నారు. మహిళా అధ్యక్షురాలు సుబ్బరత్నమ్మ, అధికార ప్రతినిధి నరసింహులు, జీవీపీ నాయుడు, లీలావతమ్మ, చిలమత్తూరు మాజీ సర్పంచ్ వెంకటేశులు, గ్రామస్థులు పంచాయతీరాజ్ డీఈ వెంకటరమణ, జేఈ వెంకటనారాయణ, మాజీ సర్పంచ్ రామాంజనేయులు, నాగేంద్ర పాల్గొన్నారు.

చురుగ్గా ఆలయ అభివృద్ధి పనులు

మడకశిర రూరల్, నవంబరు 14(ఆంధ్రజ్యోతి) మండలంలోని భక్తరహళ్లి నరసింహస్వామి, జిల్లేడగుంట ఆంజనేయస్వామి ఆలయాలకు వచ్చే భక్తుల సౌకర్యార్థం రూ.22 లక్షలతో అభివృద్ధి పనులు చురుగ్గా సాగుతున్నట్లు ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ మనూనాయక్ తెలిపారు. శుక్రవారం ఆలయాల సమీపంలో జరుగుతున్న మరుగుదొడ్ల నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఆయన మాట్లడుతూ అభివృద్ధి పనులకు సంబంధించి స్వచ్ఛభారత్ మిషన్ నుంచి రూ.12 లక్షలు, దేవదాయశాఖ నుంచి రూ.5 లక్షలు, ఎంపీపీ గ్రాంట్ నుంచి రూ.5 లక్షలు మొత్తం రూ.22 లక్షలతో పనులు చేపట్టినట్లు తెలిపారు. త్వరలో స్వామివారి జాతర జరగనున్న నేపథ్యంలో ఆలయాలకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు. డీఈ వెంట ఏఈ విజయకుమార్ ఉన్నారు.

ఓటరు జాబితాను సిద్ధం చేయండి

రొద్దం, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): గ్రామీణ ప్రాంతాల్లో బూత్‌ల వారీగా ఓటరు జాబితాను 1వ తేదీలోగా సిద్ధం చేయాలని కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ మండలస్థాయి అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో తహసీల్దార్ ఉదయ్‌శంకర్ రాజు, బూత్‌లెవెల్ ఆఫీసర్లకు జిల్లాకేంద్రం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ మాట్లాడారు. గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి చనిపోయిన ఓటర్లను తొలగించడం, డబుల్ ఎంట్రీలను సరిచేయడం, కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియను వేగవంతంచేయాలని ఆదేశించారు. తహసీల్దార్ ఉదయ్‌శంకర్‌రాజు, ఆర్ఐ లక్ష్మీదేవి, వీఆర్ఓలు సూరీ, శ్రీదేవి, అనూష, వైకుంటప్ప పాల్గొన్నారు.

విగ్రహావిష్కరణకు ఏర్పాట్ల పరిశీలన

సోమందేపల్లి, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ఎన్టీఆర్ సర్కిల్‌లో శుక్రవారం ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ ఏర్పాట్లను టీడీపీ నాయకులుపరిశీలించారు. ఆదివారం నందమూరి బాలకృష్ణ, మంత్రి సవిత చేతులమీదుగా విగ్రహావిష్కరణ చేయనున్నారు. ఇందుకు సంబంధించి ఏర్పాట్లను పరిశీలించారు. నాయకులు నీరుగంటి చంద్ర, డీవీ ఆంజనేయులు, చల్లాపల్లి రామక్రిష్ణ, చాలకూరు భానుకీర్తి, సిద్దలింగప్ప, సూరీ, చాకర్లపల్లి శ్రీరాములు, అన్వర్‌బాషా పాల్గొన్నారు.

రోడ్ల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి

చిలమత్తూరు, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): సత్యసాయి శత జయంతి వేడుకలను దృష్టిలో పెట్టుకొని కొడికొండ చెక్‌పోస్టు, కోడూరులోని 44వ జాతీయ రహదారికి ఆరువైపులా, కొడికొండ చెక్‌పోస్టు కూడలిలో పంచాయతీ అధికారులు పరిశ్రుతపై ప్రత్యేక దృష్టి సారించారు. లేపాక్షి, చిలమత్తూరు మండలాల పారిశుధ్య కార్మికులతో నిరంతరంగా పరిశుభ్రత పనులు చేస్తున్నారు. వేడుకలకు వీవీఐపీలు, వీఐపీలు వస్తున్న నేపథ్యంలో ఎక్కడా చెత్తచెదారం కనపడరాదని, వెంటనే తొలగించే పనులు చేపట్టాలని ఉన్నతాధికారులు ఆదేశాలు ఇవ్వడంతో స్థానిక అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. వేడుకలు ముగిసేవరకు రెండు మండలాల కార్మికులు కొడికొండ చెక్‌పోస్టు, కోడూరు ప్రాంతాల్లో పారిశుధ్య పనులు చేపట్టనున్నారు.

'ప్రజల మనిషి.. వెంకటస్వామి'


వెంకటస్వామి విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న మున్సిపల్ చైర్మన్, టీడీపీ నాయకులు

హిందూపురం, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): టీడీపీ నాయకుడు, ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ జేఈ వెంకటస్వామి ప్రజల మనిషని పలువురు నాయకులు కొనియాడారు. పరిగి రోడ్డులోని కంచికామాక్షి కల్యాణమండపంవద్ద వెంకటస్వామి విగ్రహాన్ని ఆవిష్కరించారు. మున్సిపల్ చైర్మన్ రమేష్, మాజీ చైర్మన్ జీవీఎస్ అనిల్, దేమకేతేపల్లి అంజినప్ప మాట్లాడుతూ వెంకటస్వామి ఆఖరి క్షణం వరకు ప్రజల కోసమే పనిచేశారన్నారు.హిందూపురంలో ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధిలో ఆయన పాత్ర మరువలేనిదన్నారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాలల హక్కులపై చైతన్యం రావాలి

● జిల్లా అదనపు న్యాయాధికారి కంపల్లె శైలజ


మాట్లాడుతున్న న్యాయాధికారి కంపల్లె శైలజ

హిందూపురం, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): బాలల హక్కులపై చైతన్యం రావాల్సిన అవసరం ఉందని అదనపు జిల్లా న్యాయాధికారి కంపల్లె శైలజ అన్నారు. శుక్రవారం బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలోని దుర్గాదేవి దేశ్‌ముఖ్ పాఠశాలలో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఏడీజే మాట్లాడుతూ నేటి బాలలే రేపటిపౌరులన్నారు. తల్లిదండ్రులు చిన్నతనం నుంచే పిల్లల పెంపకంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. మున్సిపల్ చైర్మన్ రమేష్, ఎంఈఓ గంగప్ప, న్యాయవాదులు పాల్గొన్నారు.

పెనుకొండ టౌన్(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని జీవీసీ కాలనీలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన బాలల దినోత్సవంలో అడిషనల్ జూనియర్ సివిల్ న్యాయాధికారి రాకేష్ పాల్గొన్నారు. చిన్నారులతో మాట్లాడారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. న్యాయవాదులు మదన్‌మోహన్ రెడ్డి, ప్రేమసాయి, వినోద్‌నాయక్, విజయ పాల్గొన్నారు.


విద్యార్థులకు మిఠాయిలు పంచిపెడుతున్న న్యాయాధికారి రాకేష్

ప్రధాని మోదీతోనే దేశాభివృద్ధి


పెనకొండలో స్వీట్లు తినిపించుకుంటున్న బీజేపీ నాయకులు

పెనుకొండ రూరల్, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): ప్రధాని నరేంద్రమోదీతోనే భారతదేశం అభివృద్ధి చెందుతోందని బీజేపీ నాయకులు ఎనుముల రామక్రిష్ణ, డాక్టర్ గోపీనాథ్ అన్నారు. బిహార్‌లో ఎన్డీఏ కూటమి ఘనవిజయం సాధించడంతో శుక్రవారం పట్టణంలోని పరిటాల రవీంద్ర సర్కిల్‌లో మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి స్వీట్లు పంచి సంబరాలు జరుపుకున్నారు. రామాంజి, రవీంద్ర, హనుమంతు పాల్గొన్నారు.

మడకశిరటౌన్(ఆంధ్రజ్యోతి): బిహార్‌లో మరోసారి ఎన్‌డీఏ కూటమి భారీ మెజార్టీతో అధికారంలోకి రావడంతో బీజేపీ నాయకులు స్వీట్లు పంచుతూ సంబరాలు జరుపుకొన్నారు. రాయలసీమ జోనల్ ఇన్‌చార్జి చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు పురుషోత్తం, లెంకెప, కార్యకర్తలు పాల్గొన్నారు.


హిందూపురంలో..

హిందూపురం(ఆంధ్రజ్యోతి): బిహార్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి భారీ విజయం సాధించడంపట్ల శుక్రవారం బీజేపీ నాయకులు హిందూపురంలో సంబరాలు జరుపుకున్నారు. మిఠాయిలు పంచి టపాసులు పేల్చారు. రమేష్‌రెడ్డి, ఆదర్శ్, రమణమూర్తి మాట్లాడుతూ మోదీ చేస్తున్న అభివృద్ధిని చూసి ఆ రాష్ట్రంలో ఎన్డీఏకు మరోసారి పట్టం కట్టారన్నారు. అంజలి, రవితేజరెడ్డి, భాగ్యలక్ష్మి, పాల్గొన్నారు.


గోరంట్లలో..

గోరంట్ల(ఆంధ్రజ్యోతి): బిహార్ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి విజయం సాధించడంతో స్థానిక గాంధీ సర్కిల్‌లో బీజేపీ నాయకులు శుక్రవారం సంబరాలు జరుపుకున్నారు. పెద్ద ఎత్తున బాణసంచా పేల్చి మిఠాయిలు పంచారు. కన్వీనర్ బోయ లక్ష్మీనారాయణ, మేదర శీనా, శంకర్‌రెడ్డి, గంగాధర్, ముంతాజమ్మ, లక్ష్మీదేవి, భారతిబాయి, చలం, జగన్, చంద్ర పాల్గొన్నారు.


రొద్దంలో..

రొద్దం(ఆంధ్రజ్యోతి): బిహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో ఎన్డీఏ కూటమి ఘనవిజయంపై స్థానిక బీజేపీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. శుక్రవారం సాయంత్రం బస్టాండులో బీజేపీ నాయకులు టపాసులు కాల్చి సంబరారులు జరుపుకున్నారు. వేణుగోపాల్, గంగాధరప్ప, నారాయణరెడ్డి, మహదేవ్, రవిశంకర్, మనోహర్, మోహన్, రాజు, ప్రకాశ్ పాల్గొన్నారు.

కుష్ఠును తొలి దశలోనే గుర్తించాలి

సోమందేపల్లి, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): కుష్ఠు వ్యాధిని తొలిదశలోనే గుర్తిస్తే అంగవైకల్యం రాకుండా చేయవచ్చని వైద్యులు ఆయిషా తస్లీం అన్నారు. శుక్రవారం ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లకు ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో కుష్ఠు వ్యాధి నివారణపై శిక్షణ ఇచ్చారు. 17 నుంచి 30వ తేదీ వరకు కుష్ఠు వ్యాధిని గుర్తించే ప్రక్రియ ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఆరోగ్య పర్యవేక్షకులు రవీంద్ర, సిబ్బంది పాల్గొన్నారు. అలాగే మధుమేహంపై వైద్యాధికారి ఆయిషా తస్లీమా అవగాహన కల్పించారు.

మధుమేహం నివారణపై అవగాహన

పావగడ, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): ప్రపంచ మధుమేహ దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో శుక్రవారం వైద్య సిబ్బంది అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మధుమేహ వ్యాధిని నిర్లక్ష్యం చేయకుండా వైద్యుల సూచనల మేరకు మందులు వాడాలని డాక్టర్ గణేష్‌బాబు సూచించారు. వైద్యులు కిరణ్, మధుసూదన్, షమీన్‌బాను, ఏఎన్ఎంలు చంద్రకళ, ఓంకార్, లలిత, ఖాసీం, పవిత్ర ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.

ఘనంగా బాలల దినోత్సవం

బాలల దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. చిన్నారులు నెహ్రూ వేషధారణలో అలరించారు. -ఆంధ్రజ్యోతి న్యూస్ నెట్‌వర్క్


పెనుకొండ రూరల్: వివిధ వేషధారణల్లో చిన్నారులు


గోరంట్ల కేంద్రీయ విద్యాలయంలో చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు


మడకశిర రూరల్: నెహ్రూ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న ఉపాధ్యాయులు


పెనుకొండ టౌన్: గ్రంథాలయంలో..